




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక









సంపుటి: 4 సంచిక: 148, పేజీలు - 08 | సోమవారం, సెప్టెంబర్ 30, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# నిద్రావస్థలోనే తెలంగాణ బీజేపీ.?

## - నేతల్ని నడ్డా దారికి తేగలరా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా చాలా రోజుల తర్వాత తెలంగాణ పర్యటనకు వచ్చారు. కొన్నాళ్లుగా తెలంగాణ బీజేపీ నిస్తేజంగా ఉంది. కేంద్ర కేబినెట్ మంత్రిగా కిషన్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడ్ని నియమించలేకపోయారు. సీనియర్లు పెరిగిపోవడంతో పాటు ఎవరి మధ్య సఖ్యత లేకపోవడంతో పార్టీ కార్యకలాపాలు కూడా మందగించాయి. ప్రెస్మీట్లు, ప్రకటనలకే పరిమితమయ్యారు. క్షేత్ర స్థాయిలో చేపట్టిన కార్యకలాపాలు పెద్దగా కనిపించడం లేదు. ఈ సమయంలో పార్టీని మళ్లీ గాడిలో పెట్టడానికి జేపీ నడ్డా సంకల్పించారు.

### పార్టీ సభ్యత్వాలపైనా పెద్దగా దృష్టి పెట్టని నేతలు

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోంది. ఇలాంటిది ఒకటి జరుగుతోందని బీజేపీలోని వారికి మాత్రమే తెలుసు. ఇక ప్రజల వద్దకు వెళ్లి సభ్యత్వాలు ఎవరు చేయిస్తున్నారో ఎవరికీ తెలియదు. పర్యవేక్షణ కూడా లేకపోవడంతో అతి తక్కువ సభ్యత్వాలు నమోదవుతున్నాయి. సెప్టెంబర్ 8వ తేదీన మొదలైన సభ్యత్వ నమోదు కార్యక్రమం అక్టోబర్ 25వ తేదీకి ముగించాలని షెడ్యూల్ పెట్టుకున్నారు.

ఇప్పటికి ఇరవై రోజులు అవుతున్నా కనీసం పది లక్షల మందిని కూడా సభ్యులుగా చేర్చలేకపోయారు. మొత్తంగా హైకమాండ్ పెట్టిన టార్గెట్ యాభై లక్షలు. ఇలా అయితే సభ్యత్వాలు జరగవని పార్టీని యాక్టివ్ చేయాలంటే చురుకుపుట్టించాల్సిందేనని జేపీ నడ్డా హైదరాబాద్‌కు వచ్చారు.

### సీనియర్ నేతల మధ్య లేని సమన్వయం

తెలంగాణ నుండి ఇద్దరు కేంద్రమంత్రులు జీ కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ఉన్నారు. వీరిద్దరూ మాస్ లీడర్లుగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక గత ఎంపీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారు. ఎనిమిది మంది లోక్ సభ సభ్యులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. అయితే అందర్నీ సమన్వయ పరిచే వారు లేరు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రి పదవితో పాటు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నారు. జమ్మూ-కాశ్మీర్ ఎన్నికల ఇన్చార్జిగా బాధ్యతలు కూడా ఇచ్చారు. దాంతో అసలు తెలంగాణపై దృష్టి పెట్టలేకపోతున్నారు. అదే సమయంలో ఈటలతో సహా ఇతర సీనియర్ల మధ్య పొసగడం లేదు. ఎంపీలు, ఎంఎల్ఏలు, సీనియర్ నేతలు, క్యాడర్ అంతా ఎవరికి వారే అన్నట్లుగా ఉంటున్నారు.

### సొంతంగా కార్యక్రమాలు చేపడుతున్న నేతలు

ఈటల రాజేందర్ పార్టీ పేరుతో కాకుండా సొంతంగా ఆయన ప్రజాఉద్యమాల్లో పాల్గొంటున్నారు. హైడ్రా, మూసీ బాధితుల విషయంలో ఈటల సొంతంగా వెళ్లారు

బీజేపీ పార్టీ తరపున ఏ కార్యక్రమం చేపట్టలేదు. అదే సమయంలో హైడ్రాను మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఫుల్లుగా వ్యతిరేకిస్తుంటే మెదక్ ఎంపీ రఘునందనరావు, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి సమర్థిస్తున్నారు. ఇలా ఓ స్టాండ్ తీసుకోలేకపోవడం కూడా సమస్యగా మారింది. ముందుగా ఓ పార్టీ అధ్యక్షుడిని నియమిస్తే అంతా సర్దుకుంటుదని అనుకుంటున్నారు. కానీ ఆ నియామకమే పెద్ద సమస్యగా మారింది.

---

## మోదీని దించేంత వరకూ
# కన్నుమూయ్యను

### - ప్రసంగిస్తూ స్పృహ కోల్పోయిన ఖర్గే



**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్‌లో చివరి విడత పోలింగ్‌కు గడువు సమీపిస్తోంది. చివరి విడత పోలింగ్ అక్టోబర్ 1వ తేదీన జరగాల్సి ఉంది. ఈ నెల 18, 25 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ పూర్తయింది. మొత్తం 11 నియోజకవర్గాల్లో 1వ తేదీన ఉదయం 7 గంటలకు తుది పోలింగ్ ఆరంభం కానుంది. ఈ దశలో 12,00,977 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 6,19,000 మంది పురుషులు, 5,81,887 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారి కోసం ఆయా నియోజకవర్గాల పరిధిలో 1,494 పోలింగ్ కేంద్రాలను కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఈ పరిణామాల మధ్య కథువాలో పర్యటించారు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్

2లో..

---

## స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా
# ఏపీ ప్రభుత్వం అడుగులు

### - కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు, ఛైర్మన్‌గా మంత్రి నారా లోకేశ్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే సీఐఐ భాగస్వామ్యంతో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేసింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ జీవో విడుదల చేసింది. ఫోరం ఛైర్మన్‌గా మంత్రి నారా లోకేశ్ వ్యవహరించనున్నారు. పెట్టుబడుల ఆకర్షణ, పారిశ్రామికవేత్తల మధ్య అనుసంధానకర్తగా ఈ ఫోరం పని చేయనుంది. రెండేళ్ల కాల పరిమితితో ఫోరం పని చేయనుండగా ప్రభుత్వ శాఖలను ఆర్టీజీఎస్ శాఖ సమన్వయం చేయనుంది.

### రాష్ట్రంలో పెట్టుబడులకు సంస్థల ఆసక్తి

అటు, రాష్ట్రంలో పెట్టుబడులకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. తాజాగా, శనివారం లులు గ్రూప్స్ ఛైర్మన్ యూసఫ్ అలీ సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులపై చర్చించారు. విశాఖలో మాల్, మల్టీప్లెక్స్, విజయవాడ, తిరుపతిలో హైపర్ మార్కెట్, మల్టీప్లెక్స్ నిర్మించే అంశంపై చర్చలు జరిపారు. లులు బృందంతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిగినట్లు చంద్రబాబు ట్విట్టర్ వేదికగా తెలిపారు. కాగా, గత టీడీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలో పెట్టుబడులకు లులు గ్రూప్ అప్పట్లో ఒప్పందం చేసుకుంది. అనంతరం వైసీపీ హయాంలో లులు గ్రూప్ రాష్ట్రం నుంచి వెనక్కు వెళ్లింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పెట్టుబడులపై ఆసక్తి చూపుతోంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు తాము సహకారం, ప్రాధాన్యం ఇస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. లులు గ్రూప్ తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు



ఆసక్తి చూపడంపై ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. లులు గ్రూప్ వంటి సంస్థల రాకతో పారిశ్రామిక వేత్తల్లో

2లో..

---

## ఇంచు భూమి కూడా
# వదలొద్దు

### - త్వరలోనే కొత్త చట్టం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం హైదరాబాద్‌లో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను నేలమట్టం చేసే పనిని హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టగా దాని స్ఫూర్తితోనే రాష్ట్రవ్యాప్తంగా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే ఈ హైడ్రా కూల్చివేతలపై మొదట్లో మంచి రెస్పాన్సే రాగా ఇప్పుడు తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇలాంటి సమయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం (సెప్టెంబర్ 29న) రోజున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తహసీల్దార్లతో మంత్రి పొంగులేటి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు మంత్రి. సామాన్యులకు మేలు జరిగేలా రాష్ట్ర రెవెన్యూ శాఖను సమూలంగా ప్రక్షాళన చేస్తామని మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు. ఎమ్మార్వోల బదిలీ మీద కూడా అతి త్వరలోనే సమీక్ష చేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. మరోవైపు తహసీల్దార్లపై కేసుల విషయంలో కలెక్టర్ల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేసారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందన్న

2లో..

---

## సరిపోతుందా
# చంద్రబాబూ

### - మరో ఆధారం ట్వీట్ చేసిన జగన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో తిరుమల లడ్డూ వివాదం తర్వాత వైసీపీ, టీడీపీ అధినేతలు వైఎస్ జగన్, చంద్రబాబు మధ్య మాటల యుద్ధం అంతకంతకూ ముదురుతోంది. ముందు లడ్డూ వివాదంతో మొదలైన ఈ మాటల యుద్ధం అనంతరం డిక్లరేషన్ కు చేరింది. ఈ క్రమంలోనే జగన్ తిరుమల టూర్ వేళ డిక్లరేషన్ ఇచ్చి తీరాలన్న ప్రభుత్వ పంతం ఓవైపు, ఇవ్వడం ఇష్టం లేని జగన్ మరోవైపు పరస్పరం మాటల తూటాలు సంధించుకున్నారు. దీంతో చంద్రబాబు మీకు నోటీసులిస్తే చూపించాలని జగన్ ను కోరారు. దీంతో తన తిరుమల టూర్ సందర్భంగా వైసీపీ నేతలకు జారీ చేసిన నోటీసుల్ని ఎక్స్ లో వైఎస్ జగన్ షేర్ చేశారు. దీంతో పాటు చంద్రబాబు వీడియోను తన ట్వీట్ కు ట్యాగ్ చేశారు. అంతటితో ఆగకుండా దీనర్థం ఏంటని చంద్రబాబును జగన్ ప్రశ్నించారు. ఈ ఆధారం సరిపోతుందా అని చంద్రబాబును అడిగారు. చివర్లో సత్యమేవ జయతే అని మరో ట్యాగ్ ను కూడా దీనికి తగిలించారు. తద్వారా నోటీసులు ఇస్తే చూపించాలని చంద్రబాబు అడిగిన ప్రశ్నకు జగన్ సమాధానం ఇచ్చినట్లయింది. ఈ ట్వీట్ లోనే మరో ట్విస్ట్ కూడా ఉంది. ఈ ట్వీట్ ను జగన్ కేంద్రమంత్రులు

2లో..

---

## ఆ కూల్చివేతలతో
# మాకు ఏ సంబంధం లేదు

### - హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎక్కడ ఏది జరిగినా హైడ్రాతో ముడిపెట్టడం సరికాదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. సంగారెడ్డి మల్కాపూర్ చెరువులో కూల్చివేతలకు హైడ్రాకు ఏ సంబంధం లేదన్నారు. మల్కాపూర్ చెరువులో హైడ్రా ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదని స్పష్టం చేశారు. కొందరు ప్రతి విషయాన్ని హైడ్రా కు ముడిపెడుతూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం విచారకరం అన్నారు. ఈ మేరకు ఆదివారం రంగనాథ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి తప్పుడు వార్తల్ని హైడ్రా ఖండిస్తోంది అన్నారు.

### చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

సంగారెడ్డిలో హోం గార్డుకి గాయమై చనిపోతే, ఆయనను హైడ్రా బలి తీసుకుందని సోషల్ మీడియాలో ప్రచారం కావడం దురదృష్టకరం. ఇటీవల కూకట్ పల్లి చెరువు పరిసరాల ప్రాంతాల్లో యింటిని కూల్చివేస్తారేమోనని బుచ్చమ్మ అనే మహిళా ఆత్మహత్య చేసుకుంటే హైడ్రాకు ఆపాదించారు. కానీ వారికి హైడ్రా ఎలాంటి నోటీసులు కూడా ఇవ్వలేదు. ఆదిలాబాద్ జిల్లాలో కూల్చివేతలు జరిగినా కూడా హైడ్రాకు ఆపాదిస్తున్నారు. అయితే హైడ్రా పరిధి ఔటర్ రింగు రోడ్డు వరకే అని అందరూ గ్రహించాలి. కూల్చివేతలు అన్నీ

2లో..

---

## ఎయిర్ పోర్ట్ మెట్రో
# అలైన్‌మెంట్ మార్పు

### - తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరాంఘర్ - బెంగుళూరు హైవే, కొత్త హైకోర్టు మీదుగా విమానాశ్రయానికి మెట్రో లైన్ ఖరారు చేసింది. కారిడార్ - 4లో నాగోల్ - శంషాబాద్ విమానాశ్రయం వరకూ 36.6 కి.మీ మార్గానికి ఆమోదం తెలిపింది. ఎయిర్ పోర్ట్ కారిడార్‌లో 1.6 కిలోమీటర్ల మేర మెట్రో రైలు భూగర్భంలో వెళ్లనుంది. కాగా, మెట్రో రైల్ రెండో దశ డీపీఆర్‌ల (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్) తయారీ పురోగతిని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్

2లో..

---

# మీ బావమరిది లీగల్ నోటీసులకు భయపడతానా?

### - రేవంత్ రాజీనామా
## ఖాయమన్న కేటీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అమృత్ పథకం టెండర్ల అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డిన ఢిల్లీలో ఉన్న బీజేపీ కూడా కాపాడటం కష్టమేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయక తప్పదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అమృత్ పథకం విషయంతో తాను చేసిన వ్యాఖ్యలకు సృజన్ రెడ్డి లీగల్ నోటీసులు పంపడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. 'బావమరిదితో లీగల్ నోటీసు పంపితే నీ ఇల్లీగల్ దందాల గురించి మాట్లాడుడు బంద్ చేస్తా అనుకుంటున్నావా ? బావమరిదికి అమృతం పంచి, పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోము. ముఖ్యమంత్రి ఆయన డిపార్ట్మెంట్‌లోనే ఆయన బావమరిది శోద కంపెనీకి ?1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది నిజం' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. 'అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7, 11, 13ని ముఖ్యమంత్రి ఉల్లంఘించిన మాట నిజం. శోద అనే కంపెనీ గత రెండు సంవత్సారాలుగా రెండు కోట్లు మాత్రమే లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ. ఢిల్లీలో ఉన్న నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది. ఆదర్శ్ కుంభకోణంలో అశోక్ చవాన్ లాగా, నువ్వు దొరికావు. రాజీనామా తప్పదు' అని కేటీఆర్ పేర్కొన్నారు. కాగా, అమృత్ పథకం టెండర్ల విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ సృజన్ రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు మూడు రోజుల క్రితం లీగల్ నోటీసులు పంపారు. తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసినందుకు కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీకి లీగల్ నోటీసులు ఇచ్చారు. తనపై చేసిన తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మున్సిపాలిటీల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబసభ్యులు అవినీతి చేశారని కేటీఆర్ ఆరోపించిన విషయం



తెలిసిందే. రాష్ట్రంలో రేవంత్రెడ్డి సకుటుంబ సపరివార అవినీతి కథా చిత్రం నడుస్తోందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన అధికారాన్ని ఉపయోగించి

2లో..

## బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేత..



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మండలంలోని కాకర్ల పల్లె గ్రామంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అందజేసిన కాంగ్రెస్ నాయకులు మన కాకర్లపల్లి గ్రామములో కొంతం రాజక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మెండే రాజయ్య. ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి 25 కేజీల బియ్యం అందించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నవేన ఓదెలు సీనియర్, నాయకులు తన్నీరు లక్ష్మణ్, ఆకుల మధుకర్,ఎలగందుల రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలగందుల వెంకటేష్, మంథని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల క్షేత్రం లో శాశ్వత అన్నప్రసాద వితరణకు లక్ష విరాళం

### - దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు సి. మధుసూధన్ రెడ్డి



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ కు హైదరాబాద్ వాస్తవ్యులు ఎం.శ్రీకాంత్ రెడ్డి, 1,00,000/- విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు సి. మధుసూధన్ రెడ్డి కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

## మల్లన్న సేవలో ఐఆర్ఎస్ చైర్మన్, సెంట్రల్ బోర్డ్ స్పెషల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ అగర్వాల్



శ్రీశైలం (ప్రశ్న న్యూస్) శ్రీశైల మల్లికార్జున స్వామి భ్రమరాంబ అమ్మవార్ల దర్శనార్థం ఐ ఆర్ ఎస్ సంజయ్ కుమార్ కు శ్రీశైలం విచ్చేసిన సందర్భంగా ముందుగా ఆలయ మర్యాదల ప్రకారం శ్రీశైలం దేవస్థానం ఈఓ పెద్ది రాజు మరియు పి ఆర్ ఓ శ్రీనివాసులు స్వాగతం పలకడం జరిగింది.అనంతరం స్వామి అమ్మ వార్లను ఆలయ రాజగోపురం ద్వారా ప్రత్యేక దర్శనం ద్వారా ఐ ఆర్ ఎస్ సంజయ్ కుమార్ దర్శించుకోవడం జరిగింది. ప్రత్యేక దర్శనం అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం శేష వస్త్రాలు,లడ్డు ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వాదాలు మరియు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల చిత్రపటం ఈఓ పెద్ది రాజు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట పిఆర్ ఓ శ్రీనివాసులు అధికారి లు మరియు వేద పండితులు పలువురు అధికారులు పాల్గొనడం జరిగింది.

## చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఎర్రవెల్లి ముత్యంరావు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగింది ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని స్థానిక సమస్యలైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన వెయ్యి రూపాయల వేతనాన్ని మంథని మున్సిపాలిటీలో అమలు చేయడం లేదని అన్నారు ఎన్.ఎం.ఆర్ కార్మికులను కాంట్రాక్టు పద్ధతిలో విలీనం చేయాలని పెండింగ్ లో ఉన్న సబ్బులు నూనెలు చెప్పులతోపాటు బట్టల కూలి డబ్బులు ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు రేపు అనగా సెప్టెంబర్ 30న చేపట్టబోయే చలో కలెక్టరేట్ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ మున్సిపల్ కార్మికులు ఎడ్లపల్లి రాజయ్య, సింగారపు గట్టయ్య, రాజయ్య, భాగ్య తదితరులు పాల్గొన్నారు

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

- పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
- సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు





పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ



బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.

**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.


**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు.ఈ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.

**శైవ క్షేత్రాల సందర్శన..**

శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి. పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం





### 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన

# చాక్లెట్లు, బచ్చలి కూర తిన్నారంటే!

ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బుల బారిన పడటం, కొందరు ఆకస్మాత్తుగా మృత్యువాత పడటాన్నీ చూస్తున్నాం, వింటున్నాం. గుండె ఆరోగ్యాన్ని పదికాలాలు పదిలంగా ఉంచుకోవాలంటే నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. కొన్నిరకాల ఆహారాలు గుండె జబ్బులు వచ్చే అవకాశాలను పెంచుతాయి. కానీ కొన్ని మాత్రం గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో, దానిని ఎందుకు, ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.

**ఫైబర్ ఎక్కువగా ఉండాలి..** నిత్యం మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది.ఫైబర్ హైబీపీని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. దీంతో హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.ఇవి ఉన్న ఆహారాన్ని నిత్యం తీసుకోవాలి.దీంతో శరీరంలో వాపులు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి కనుక వాటిని తరచూ తినడం వల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**వెజిటేరియన్లు ఎలా?** ఇక వెజిటేరియన్లు నట్స్, సీడ్స్ తినడం ద్వారా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి.బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి వాటిని నిత్యం గుప్పెడు మోతాదులో తింటే గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.వీటిల్లో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి.నట్స్‌ను తినడం వల్ల అధిక బరువు తగ్గుతారు.

**అధిక బరువు తగ్గించుకుంటేనే..** అధికంగా బరువు ఉండడం వల్ల కూడా గుండె వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కనుక బరువును ఎప్పుడూ నియంత్రణలో ఉంచుకోవాలి. అధికంగా బరువు ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. దీనివల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**ప్రొటీన్ ఫుడ్ :** ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవటం మంచిది.చికెన్, ఫిష్ పప్పులు, ఫ్యాట్ తక్కువ ఉన్న పాలూ, పాల పదార్థాలూ, ఎగ్స్‌లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది.అదే విధంగా కూరగాయలూ, పండ్లలో విటమిన్స్, న్యూట్రియెంట్స్ లభిస్తాయి. వీటిలో కాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కూరగాయలూ, పండ్లూ వంటివి శాకాహారం లో ఉండే కొన్ని గుణాలు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ రాకుండా చేస్తాయి.

**కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునేందుకు..** సాల్మన్ ఫిష్, ట్యూనా, హెర్రింగ్ లాంటి చేపలు గుండెకు ఆరోగ్యకరం. వీటిలో గుండె కొట్టుకోవడంలో తేడానీ, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నీ, ట్రై గ్లిజరైడ్స్‌నూ తగ్గించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో ఎక్కువుంటాయి. వారానికి కనీసం రెండు సార్లయినా ఈ చేపలు తింటే బెటరని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫార్సు చేసింది. ఓట్ మీల్ తింటే మంచిది. పీచు పదార్థం ఉండే ఈ ఓట్ మీల్ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణకోశ మార్గంలో ఇది ఒక స్పాంజ్‌లా పనిచేసి, కొలెస్ట్రాల్‌ను నానిపోయేలా చేసి, రక్తంలో ఇంకిపోకుండా ఒంట్లో నుంచి తొలగిస్తుంది. హెూల్ వీట్ బ్రెడ్ లాంటి తృణధాన్యాలతో చేసినవి తిన్నా మంచిదే.స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీల లాంటివి తింటే, ఆ పండ్లలో ఉండే ఫైటోన్యూట్రియెంట్స్, పీచుపదార్థాలు రక్తనాళాల్ని వెడల్పు చేసి, గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గిస్తాయని ఒక పరిశోధనలో వెల్లడైంది.

**చాక్లెట్లు కూడా..** డార్క్ చాక్లెట్లు, అంటే కనీసం 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన చాక్లెట్లు తింటే, అధిక రక్తపోటు, రక్తం ఊరిగే గట్టకట్టుకుపోవడం లాంటివి తగ్గుతాయి.అయితే, మామూలు మిల్క్ చాక్లెట్లు, క్యాండీ బార్‌ల వల్ల ఉపయోగం లేదు. అయితే వీటిని కూడా చాలా పరిమితంగా తీసుకోవాలి.

**వీటిని తీసుకుంటే..** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే బత్తాయిలు, కమలా పండ్ల లాంటి నిమ్మజాతి పండ్లు తినాలి. అయితే, ఈ పండ్ల రసాల్లో మళ్ళీ అతిగా పంచదార కలుపుకోకూడదు.సోయా పాలు, సోయా జున్ను (తోఫూ) తింటే ఒంటికి కావాల్సిన ప్రొటీన్లు వస్తాయి.అనారోగ్యకరమైన కొవ్వు, కొలెస్ట్రాల్ ఒంట్లో చేరవు. సోయా ప్రొటీన్లు ఒంట్లో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.



**ఈ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో..** బంగాళదుంపలు అనగానే అతిగా పిండిపదార్థమని చాలామంది పక్కనపెడుతుంటారు. కానీ, అతిగా వేయించనంత వరకు బంగాళదుంపలు గుండెకు ప్రమాదకరం కావు. పొటాషియం ఎక్కువగా ఉండే వీటిలో ఫైబర్ ఉంటుంది.టొమాటోలలో కూడా గుండెకు ఆరోగ్యమిచ్చే పొటాషియం ఉంటుంది. ఇందులోని విటమిన్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. గుప్పెడన్ని నట్స్ అంటే బాదంపప్పు, అక్రోటు కాయలు (వాల్‌నట్స్), వేరుసెనగ లాంటివి తగు మోతాదులో తినాలి. వాటిలో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గించే విటమిన్ 'ఇ' ఉంటుంది.బచ్చలి కూర లాంటి ఆకుకూరలు గుండెకు అదనపు బలం ఇస్తాయి.దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. రోజూ నిర్ణీత మోతాదులో కనీసం మూడు నెలల పైగా దానిమ్మ రసం తాగితే, గుండెకు రక్తప్రసారం బాగా మెరుగవుతుంది.దానిమ్మ పండు గుండె రక్తనాళాల్లో పేరుకుపోయే అడ్డంకులు (ప్లాక్స్)నూ శుభ్రం చేస్తాయి. యాపిల్ పండ్లు కూడా.అవిశె గింజలలో (ఫ్లాక్ సీడ్స్) పీచు, ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వాటిని రోజుకు 20 గ్రాములు తింటే మేలు.



## గరం మసాలా మంచిదే!

ధనియాలు, మిరియాలు, శొంఠి, ఆవాలు, జీలకర్ర, పసుపు, బిర్యానీ ఆకులు.. వీటన్నిటితో కూడిన పోపు డబ్బా డాక్టరు చేతిలోని మందుల సంచి లాంటిది. ప్రతి దినుసుకూ ఔషధ విలువలు ఉన్నాయని చెబుతారు పరిశోధకులు. అన్నీ కలిస్తే.. ఆ శక్తి ఇనుమడిస్తుంది. ఫలితంగా జీర్ణశక్తి పెరుగుతుంది, కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. బ్లడ్ షుగర్ కూడా అదుపులోకి వస్తుంది. అంతేనా,మలబద్ధకం పరార్. నోటి దుర్వాసన దూరం అవుతుంది. చిగుళ్లు గట్టి పడతాయి. వృద్ధాప్య లక్షణాలు మందగిస్తాయనీ చెబుతున్నారు. కాకపోతే.. అతి సర్వత్ర వర్జయేత్ అనే సూత్రం ఇక్కడ కూడా వర్తిస్తుంది. సాధ్యమైనంత వరకూ తాజాగా నూరిన మసాలాలే ఉత్తమం.

## మెడలో మందిరం

దేవుడికి మెడలోనూ గుడి కడుతున్నారు డిజైనర్లు. 'టెంపుల్ లాకెట్లు' నగల డిజైన్లలో కొత్త ట్రెండ్ ఇప్పుడు. దేవుడి ప్రతిమ ఏదైనా.. దాని చుట్టూ ముచ్చటైన మందిరాన్ని పోలిన నిర్మాణం ఉండటం వీటి ప్రత్యేకత. శిల్ప కళకు దీటుగా నగిషీలు చెక్కుతున్నారు. అందమైన స్తంభాలు, ముచ్చటైన గోపురాలను ఆభరణాల్లో ఆవిష్కరిస్తున్నారు. లక్ష్మి, గణపతి, కృష్ణుడు, శివుడు, వేంకటేశ్వరుడు.. ఇలా రకరకాల దేవతా ప్రతిమలు



ఉంటున్నాయి ఇందులో. ముఖ్యంగా లక్ష్మీదేవికి సంబంధించి బోలెడు డిజైన్లు వస్తున్నాయి. మందిరం ఆకృతుల్లో అయితే లెక్కకు మిక్కిలి వెరైటీలు దొరుకుతున్నాయి. యాంటిక్ ఫినిష్‌తో చోకర్లు, హారాలు, నెక్లెస్‌లు.. ఇలా అన్నిటిలోనూ వస్తున్నాయి. పచ్చలు, కెంపులు, వజ్రాలు, ముత్యాలు పొదిగినవే కాదు..

నగకు ప్రత్యేక లుక్ తీసుకు వచ్చేలా బీడ్స్ తరహాలోనూ టెంపుల్ లాకెట్లు రూపొందుతున్నాయి. కొన్ని మందిరాలు త్రీడీ తరహాలో ఉంటే, కొన్ని అచ్చమైన మండపంలా చదరంగా ఉంటున్నాయి.

## క్రిస్పీ పొటాటో స్నాక్స్‌తో అతిధులను ఆకట్టుకోండి..!



న్యూఢిల్లీ : వారం రోజుల పాటు అటు ఆఫీసు పని ఒత్తిళ్లు, ఇటు ఇంటి పనులు చక్కబెట్టే అతివల అలసట (%ఔవవనివఅఅ వాఖుఎెం%) మాటలతో తీరేది కాదు. వీక్‌డేస్‌లో అవిశ్రాంతంగా పనిచేసే మగువలు, మగానుబావులు వారాంతంలో ఆత్మీయులతో గడపడంతో పాటు ఇష్టమైన ఫుడ్ ఎంజాయ్ చేస్తూ కాస్త సేదతీరాలనుకుంటారు.వీకెండ్‌లో ఫ్రెండ్స్, బంధువులు, అతిధులు తలుపు తడుతుంటారు. వారితో కబుర్లతో సమయం తెలియకపోయినా అతిధుల కోసం ఇష్టమైన వంటకాలు ప్రిపేర్ చేయడంలోనూ చాలా మంది ఆనందం వెతుక్కుంటారు. ఆత్మీయులతో పాటు కుటుంబసభ్యులు ఇష్టమైన డిష్‌లతో రుచిని ఆస్వాదిస్తూనే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని కోరుకుంటారు. ఇక ఏ పార్టీలో అయినా స్నాక్స్ హైలైట్ అవుతుంటాయి.

అందునా పొటాటోలతో చేసే స్నాక్స్ అంటే చిన్నా పెద్దా ఇష్టంగా ఆరగిస్తుంటారు. పొటాటోలతో ఎన్నో రకాల స్నాక్స్ చేసుకోవచ్చు. ఈ వీకెండ్ అలాంటి స్నాక్స్‌తో మీ అతిధులను ఆకట్టుకోండి. చికెన్ లాలిపాప్ తరహాలో శాకాహార రుచులను మేళవిస్తూ ఆలూ లాలిపాప్‌తో అతిధులను మెస్మరైజ్ చేయవచ్చు. ఆలూతో బోలెడన్ని వెరైటీ స్నాక్స్ చేసుకోవచ్చు. అటు అతిధులు, ఇటు మీ పిల్లలూ మీరూ వీకెండ్‌ను క్రేజీ స్నాక్స్‌తో ఎంజాయ్ చేయవచ్చు. ఏడు రకాల రుచులతో అలరించే ఆలూ వెరైటీ స్నాక్స్ ఇవే..

## ఇండియా మొత్తానికి ఫేమస్ అయిన అస్సాంలోకి తేయాకు తోటలు ఎలా వచ్చాయి?

భారతదేశ పటాన్ని జాగ్రత్తగా గమనిస్తే.. ఈశాన్య రాష్ట్రాల్లో మెలితిరిగిన '%ు%' ఆకారంలో ఓ రాష్ట్రం కనిపిస్తుంది. అదే అస్సాం. ఈ రాష్ట్ర నైసర్గిక స్వరూపం వెనుక ఎవరున్నారో తెలియదు కానీ, అస్సాం ఆవిర్భావానికి శతాబ్దం ముందు నుంచే ఈ ప్రాంతం 'టీ'కి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది! పురాణాల్లో అస్సాంను 'ప్రాక్ జ్యోతిషపురం'గా ప్రస్తావించినట్టు కనిపిస్తుంది. ఆ సంగతి అటుంచితే, అస్సాంలో తేయాకు మొక్కలు దాదాపు రెండు శతాబ్దాల కిందట వేళ్లూనుకున్నాయి. ఇక్కడి ప్రకృతి, వాతావరణం, గిరులు తేయాకు పంటకు అనుకూలమని 1823లో రాబర్ట్ బ్రూస్ అనే ఆంగ్లేయుడు భావించాడు. అక్కడక్కడా కొన్ని తేయాకు మొక్కలనూ ఆయన గుర్తించాడట. ఇంకేముంది, ఈ శుభవార్త సహచరుల చెవిలో వేశాడు. ఈస్ట్ ఇండియా కంపెనీ పెద్దలంతా అస్సాంలో తేయాకు పండించాలని నిర్ణయించారు. అలా 1839లో 'అస్సాం టీ కంపెనీ' ప్రారంభమైంది. అక్కడి కొండలు, కోనలు తేయాకు తోటలకు ఆలవాలం అయ్యాయి. దాదాపు 184 ఏండ్లుగా అస్సాంలో తేయాకు సాగు విస్తీర్ణం ఏటికేడూ పెరుగుతూనే వస్తున్నది. ప్రస్తుతం సుమారు 3.04 లక్షల హెక్టార్లలో తేయాకు పండిస్తున్నారు. అస్సాం జనాభాలో సుమారు ఐదోవంతు తేయాకు తోటల మీద ఆధారపడి జీవనం సాగిస్తుండటం విశేషం. ఏటా ఈ రాష్ట్రం నుంచి సుమారు 70 కోట్ల కిలోల తేయాకు ఉత్పత్తి అవుతున్నది. మనదేశం మొత్తం ఉత్పత్తిలో సుమారు 50 శాతం వాటా అస్సాందే కావడం విశేషం. ఇక్కడి నేల స్వభావం, వాతావరణం అస్సాం టీని ప్రత్యేకంగా నిలబెట్టాయి.

## పెళ్లిళ్లు అయినా.. వ్రతాలైనా

## శ్రావణ మాసంలో వెండి ఉంటేనే కిక్కు!






పూజలూ పునస్కారాలు, నోములూ వ్రతాలు, పెండ్లిళ్లూ పేరంటాలు%ొా% శుభకార్యం ఏం పెట్టుకోవాలన్నా శ్రావణానికే ఓటేస్తారు మనవాళ్లు. పసుపు దంపు చప్పుళ్లూ, వాయనాల ముచ్చట్లూ ఈ నెలలోనే వినిపిస్తాయి. ఆయా వేడుకలకు మరింత ఘనంగా మలిచే ఉద్దేశంతో అక్కడ వాడే రోలూ రోకళ్ల నుంచి వాయనాల బుట్టల దాకా వెండితో తయారు చేస్తున్నారు డిజైనర్లు.

పెండ్లి ముచ్చట మొదలయ్యేది పసుపు దంచడంతోనే. హల్దీ ఫంక్షన్‌గా పిలుస్తూ ఇప్పుడు దాన్ని ప్రత్యేకంగా జరుపుతున్నారు. ఈ వేడుకకు మరింత శోభను తెచ్చేలా రోలు, రోకళ్లతోపాటు విసురురాయినీ రజతంతో తీర్చిదిద్దుతున్నారు. పూర్తి వెండి రోళ్లతోపాటు, చెక్కవాటికి వెండి రేకులతో డిజైన్ చేసినవీ ఉంటున్నాయి ఇందులో. స్తోమతను, అవసరాన్ని బట్టి చేయించుకునేలా అరచేతిలో పట్టేంతవాటి నుంచి నిజమైన వస్తువులంత పెద్దవాటి వరకూ రూపొందుతున్నాయి.

**నోముల కోసం..** శ్రావణ మాసం చేసే మంగళగౌరీ నోము, వరలక్ష్మీ వ్రతాలు లాంటివాటిలో తాటాకు బుట్టలో వాయనం పెట్టి ఇచ్చే ఆచారమూ కొన్నిచోట్ల ఉంది. ఇప్పుడు తాటాకు స్థానంలో డిజైనర్లు వెండితోనూ బుట్టల్ని అల్లుతున్నారు. అంతేకాదు, చేట వాయనాల కోసం వెండి చేటలనూ తయారు చేస్తున్నారు. అందులోనూ వెదురు అల్లికను పోలి తయారయ్యేవి కొన్నయితే, చేట లోపల లక్ష్మీదేవి, ఏనుగులు



ఉండేవీ, పూలూ తీగల్లాంటి డిజైన్లు ఉన్నవీ మరికొన్ని రకాలు. చేట వాయనంలో పెట్టి ఇచ్చే తాంబూలాలూ, దువ్వెనల్లాంటివీ రజతంతోనే తీరుస్తున్నారు. చేటలను కూడా మన ఇష్టాన్నిబట్టి చిన్నాపెద్దా సైజుల్లో కొనుక్కోవచ్చు.

ఇక, వ్రతాల సందర్భంలో పెట్టుకునే కలశాన్ని కూడా అచ్చంగా వెండితోనే చేస్తున్నారు. ఇంతకుమునుపు ఇందుకోసం అష్టలక్ష్మి చెంబులను వాడేవాళ్లం. ఈ నమూనాలోనూ కొబ్బరికాయ, పూలు, మామిడాకులు కూడా వెండితోనే చేసినవి పూర్ణకలశం రూపంలో దొరుకుతున్నాయి. వీటిలోనూ రాళ్లు, ఎనామిల్ ఉన్నవీ చూడచక్కగా గొలుసులు వేలాడేవీ వస్తున్నాయి. అంతేకాదు, అందమైన డిజైన్లు తీర్చి వాటిమీద బంగారు పోత పోసినవీ ఉంటున్నాయి. ఆయా పేర్లతో వెతికితే వీటిని చేసిపెట్టే ఆన్‌లైన్ జువెలరీ సంస్థలు కనిపిస్తాయి. కాదంటే వెండి, బంగారు షాపుల్లోనూ లభ్యమవుతున్నాయి. మీ అవసరాన్ని బట్టి నచ్చిన వస్తువులకు రజత పతకాన్ని అలంకరించండి మరి!

## ఈ కాంబినేషన్ వద్దు!



ముద్దపప్పు వాయలో పచ్చిపులుసు చిలకరించుకుంటే రెండు ముద్దలు ఎక్కువ లాగించేస్తాం! మటన్ బిర్యానీకి చికెన్ 65తో దోస్తీ కుదురుతుంది. అలాగని ప్రతి రుచినీ మరింత ఆస్వాదించడానికి సరైన జోడీ ఉంటుందనుకుంటే పొరపాటు. కొన్ని కాంబినేషన్‌లు మన టాలీవుడ్ సినిమాల్లా ఊహించనంతగా బెడిసికొడతాయి. ఈ తరహా జంట పదార్థాలను ఆయుర్వేదం విరుద్ధ ఆహారంగా పేర్కొంటున్నది. మధ్యాహ్న భోజనంలో తిన్న పదార్థాలను బట్టి సాయంత్రం ఏం తినకూడదో కూడా సూచించింది. ఉదాహరణకు లంచ్‌లో వేడివేడి కిచిడీ లాగించేశారే అనుకోండి.. ఆ సాయంత్రం పాలు తాగొద్దని ఆహార నిపుణుల మాట. రకరకాల కూరగాయలతో వండిన కిచిడీ అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. అది పూర్తిస్థాయిలో జీర్ణం కాకముందే చిక్కటి పాలు గుటకేస్తే.. జీవక్రియ మరింత మందగిస్తుందన్నమాట! గుడ్లు, చేపలతో కూడిన వంటకాలు తిన్నప్పుడు బీన్స్‌కు దూరంగా ఉండమని సూచించారు. అంతేకాదు, ఈ వెరైటీలు ఆస్వాదించినప్పుడు గడ్డపెరుగు వేసుకోకపోవడమే మంచిదట. అంతగా కావాలనుకుంటే మజ్జిగతో చివరి వాయ ముగించొచ్చు.

గుడ్ల వంటకాల్లో చీజ్ లేకుండా జాగ్రత్తపడాలి. కొవ్వు పదార్థాలను, ప్రొటీన్ ఆహారాన్ని కలగలిపి చేసే వంటకాల వల్ల జీర్ణశక్తి మందగిస్తుంది. జిహ్వ చాపల్యం కొద్దీ ఇలాంటి వెరైటీలు తరచూ తింటూపోతే అనారోగ్య సమస్యలూ తలెత్తవచ్చు. అందుకే, ఒక్కో పదార్థానికీ నిర్దిష్టమైన జోడీ ఉంటుందని గ్రహించి, రుచిగా వండుకొని తినేయండి.

## బాధలో ఉన్న మగాళ్ల కోసమే ఈ గ్రూప్..

### - ఇక్కడ మీ కష్టాలు చెప్పుకుని ఎంతసేపైనా ఏడవచ్చు



ఏడుపు తన్నుకొస్తుంది. ఏడ్వలేరు. మగవాళ్లు ఏడిస్తే.. సమాజం నవ్వుతుంది మరి. బాధ కలుగుతుంది. ఎవరితోనూ పంచుకోలేరు. పంచుకుంటే.. నలుగురిలో చులకన అయిపోతారు పాపం. ఎంతకాలం ఉద్వేగాల్ని దాచుకోవాలి? దాచుకున్నకొద్దీ గుండె బరువెక్కుతుంది. మెదడు వేడెక్కిపోతుంది. మానసిక సమస్యలకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, గుండె సమస్యలు వచ్చినా రావచ్చు. పురుషుల్లో గూడుకట్టుకున్న భావోద్వేగాల భారాన్ని దింపేసి, సాంత్వన చేకూర్చడానికి ఆవిర్భవించిందే.. బిరాదరి. ఇది పురుషులకే ప్రత్యేకమైన సమూహం. సభ్యులు జూమ్ కాల్స్ ద్వారా భావోద్వేగాలను పంచుకుంటారు. ప్రస్తుతం బెంగళూరులోనే సేవలు లభ్యం. తమిళనాడుకు చెందిన సంగీత ఉపాధ్యాయుడు శివేన్ ప్రేమ్, బెంగళూరు నివాసి కల్పేశ్ మోరే.. ఇద్దరి సంకల్పానికి ప్రతి రూపమే బిరాదరి. ఇది పురుషుల కోసం ఏర్పాటు చేసిన వేదిక. ఇప్పటికే మహిళల కోసం జనాన్, గుల్‌నార్ తదితర సంస్థలు పనిచేస్తున్నాయి. పాపం మగాళ్లకే ఒక్క వేదికా లేదు. ఆ లోటు తీర్చడానికే శివేన్, కల్పేశ్ దీన్ని స్థాపించారు. ఇక్కడ పురుషులకే సభ్యత్వం. బిరాదరి మెంబర్స్ ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకూ ఆన్‌లైన్‌లో సమావేశం అవుతారు. కొంతసేపు ధ్యానం చేస్తారు. ఆ తర్వాత తమ సమస్యలు పంచుకుంటారు. భావోద్వేగాలను స్వేచ్ఛగా వెల్లడిస్తారు. వినేవారూ శ్రద్ధగా వింటారు. ఎలాంటి తీర్పులూ ఇవ్వరు. ఏవైనా స్పందనలు ఉన్నా.. వాటిని చాట్ బాక్స్‌లో పంచుకోవాలి. పద్యం, పాట, ఏదో ఓ కళా ప్రదర్శనతో నాటి సమావేశాన్ని ముగిస్తారు.'ఒక్క సైకియాట్రిస్ట్‌తో తప్ప ఇప్పటివరకు నేను ఎవరితోనూ నా భావాలను పంచుకోలేదు. కానీ, బిరాదరి సమావేశాల్లో మాత్రం మనసు విప్పగలుగుతున్నా. నేను చేసిన తప్పులను చెప్పుకొంటున్నా. ఇతరులు చెప్పిందీ సావధానంగా వింటున్నా' అంటూ తన అనుభవాల్ని వ్యక్తంచేస్తున్నాడు సమీర్ మిశ్రా అనే సభ్యుడు. తను ముంబైలో ఐటీ ఉద్యోగి. ఏడాదిగా బిరాదరితో ప్రయాణం సాగిస్తున్నాడు. కరోనా కాలంలో బిరాదరి జూమ్ కాల్స్‌లో భాగమయ్యే సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండేది. ఆ తర్వాత కొంత తగ్గిపోయింది. ఇందులోని సభ్యులంతా 21 45 ఏండ్ల వారే.మోరే, ప్రేమ్ చిన్నప్పటినుంచీ తల్లి సమక్షంలోనే ఎక్కువగా గడిపారు. ఏ సమస్య వచ్చినా అమ్మతోనే పంచుకున్నారు. వయసు పెరిగేకొద్దీ పెద్దరికం వచ్చింది. మగవాడు అనే ముద్ర పడింది. తల్లికి, చెల్లికి చెప్పుకొనే పరిస్థితి లేకపోయింది. స్నేహితులతో షేర్ చేసుకోడానికి కూడా నామోషే. దీంతో ఉద్వేగాలన్నీ పోగైపోతున్న భావన కలిగింది. అప్పుడే ఓ వేదిక అవసరం తెలిసొచ్చింది. 'సాధారణంగా పురుషులు తాగడానికో, గాసిప్స్ మాట్లాడుకోడానికో కలుసుకుంటారు. ఈ సమావేశాల్లో కూడా తొలినాళ్లలో కొందరు సభ్యులు చేతిలో గ్లాసుతో స్క్రీన్ మీద ప్రత్యక్షమయ్యేవారు. ఆ తర్వాత, మద్యనిషేధం విధించారు.'నేను ఓ అమ్మాయిని మనసారా ప్రేమించాను. కానీ తను మాత్రం నిట్టనిలువునా ముంచేసి పోయింది' అంటూ ఓ దేవదాసు తన గోడు వెళ్లగక్కుకుంటాడు.మగజాతిని అంతం చేయడానికే పుట్టినట్టు కనిపిస్తుంది' అంటూ ఓ ట్రైనీ మేనేజర్ కన్నీళ్లు పెట్టుకుంటాడు.'ఏమని చెప్పమంటారు బ్రో. మా ఆవిడ నన్ను రోజూ చితకబాదేస్తుంది. అత్తింటివాళ్లకు చెబుదామంటే ఆత్మాభిమానం అడ్డొస్తుంది' అంటాడో సంసారి.భావోద్వేగాలను అణచుకోవడం, వెలివేతకు గురికావడం, ఒంటరితనం, అనుబంధాల సమస్యలు, వృత్తికి సంబంధించిన ఒత్తిళ్లు.. ఇలా బిరాదరి సమావేశాల్లో అనేకం చర్చకు వస్తాయి. ఇది భావోద్వేగాలు పంచుకుని ఓదార్పు పొందే వేదిక మాత్రమే. ఇక్కడ ఎలాంటి చికిత్సా అందించరు. సమావేశాల్లో పాల్గొనేవాళ్లు బిరాదరి నిర్వాహకులకు ఒక సెషన్‌కు రూ. 200 నుంచి రూ. 700 మధ్య చెల్లించాల్సి ఉంటుంది. అయితే రుసుము తప్పనిసరి కాదు. ఇష్టం ఉంటేనే!

## పెరుగు, కీరా.. ఫహాడీ రైతా.. అరగంట ఫ్రిజ్‌లో సర్వ్ చేసుకుంటే!

పెరుగు, కీరా కలగలసిన ఫహాడి రైతా తయారీ విధానం తెలుసా?

### ఫహాడి రైతా తయారీకి కావల్సినవి

పెరుగు రెండు కప్పులు,కీరా ఒకటి,ఆవాలు టీస్పూను,పచ్చిమిర్చి రెండు,ఆవ నూనె పావు కప్పు,కొత్తిమీర గుప్పెడు,కారం టీస్పూను,పసుపు అరటీస్పూను,ఉప్పు రుచికి సరిపడా.

### తయారీ...

తొక్క, గింజలు తీసిన కీరాను సన్నగా తురిమి పక్కన పెట్టుకోవాలి.పెరుగును పెద్దగిన్నెలో వేసి కవ్వంతో చిలకాలి.
తరువాత పావు కప్పు నీళ్లుపోసి కలపాలి.ఇప్పుడు ఆవాలు, పచ్చిమిర్చి, రుచికి సరిపడా ఉప్పు వేసి కచ్చాపచ్చాగా దంచుకోవాలిదంచిన మిశ్రమం, కీరా తరుగుని చిలికిన పెరుగులో వేయాలి.పసుపు, కారం కూడా వేసి చక్కగా కలుపుకోవాలి.దీనిని అరగంటపాటు రిఫ్రిజిరేటర్‌లో పెట్టి తరువాత సర్వ్ చేసుకోవాలి.



# ఉత్తరాఖండ్ వంటకం

## ఆలుకీ గుట్కే తయారీ ఇలా!

### ఆలుకీ గుట్కే

ఉత్తరాఖండ్ వంటకం ఆలుకీ గుట్కే ఇలా తయారు చేసుకోండి.
**ఆలుకీ గుట్కే తయారీకి కావలసినవి:**బంగాళ దుంపలు మూడు,ఆవనూనె రెండు టీస్పూన్లు,కారం పావు టీస్పూను,ధనియాలపొడి రెండు టీస్పూన్లు,జీలకర్ర పావు టీస్పూను,పసుపు పావు టీస్పూను,ఎండు మిర్చి రెండు,ఇంగువ రెండు చిటికెలు,ఉప్పు రుచికి సరిపడా,కొత్తిమీర తరుగు గార్నిష్‌కు సరిపడా.
**తయారీ...:**కొద్దిగా ఉప్పువేసి బంగాళ దుంపలను ఉడికించాలి.ఉడికిన దుంపల తొక్క తీసి ముక్కలు తరగాలి.చిన్న గిన్నెలో ధనియాల పొడి, కారం, పసుపు, రెండు టీస్పూన్ల నీళ్లుపోసి చక్కగా కలపాలి.స్టవ్ మీద మందపాటి బాణలి పెట్టి నూనె వేయాలి. నూనె కాగాక జీలకర్ర, ఇంగువ, కారం వేసి అరనిమిషం పాటు వేయించాలి.ఇప్పుడు బంగాళ దుంపల ముక్కలు, కలిపి పెట్టుకున్న మసాలా మిశ్రమం, రుచికి సరిపడా ఉప్పు వేసి ఐదు నిమిషాలపాటు వేయించాలి.చివరిగా కొత్తిమీర చల్లుకుని దించేయాలి.



# శుక్లం శాపం,

## దృష్టి లోపం.. కారణాలు, లక్షణాలు, చికిత్స

కంటిశుక్లం అత్యంత విలువైన కంటి చూపును తగ్గించే తీవ్రమైన సమస్య. దీనిపై ప్రజలలో ఇంకా అవగాహన పెరగాల్సి ఉంది. ఇది నిదానంగా పెరిగే సమస్య కావడం వల్ల చాలామంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. తద్వారా సమస్య తీవ్రత పెరిగేందుకు కారణమవుతున్నారు. ఈ నేపథ్యంలో కంటి శుక్లం శస్త్రచికిత్స/క్యాటరాక్ట్ ఆపరేషన్ అవసరం...పై అపోలో స్పెక్ట్రా ఆసుపత్రికి చెందిన వైద్యులు, ప్రముఖ క్యాటరాక్ట్ సర్జన్ డా. అల్వా అతుల్ పూర్బియా అందిస్తున్న సమాచారం ఇది...కంటి శుక్లం..కారణాలు...కంటి లెన్స్ పుట్టుకతో స్పష్టంగా ఉంటుంది, ప్రధానంగా నీరు మరియు ప్రోటీన్లతో కూడి ఉంటుంది. ప్రోటీన్లు కాలక్రమేణా విచ్ఛిన్నం కావడంతో, లెన్స్ తెల్లగా లేదా బూడిద రంగులోకి మారడం ప్రారంభిస్తుంది, ఇది స్పష్టమైన చూపును నిరోధిస్తుంది. దీనికి సాధారణంగా వయస్సు పెరగడం కాగా, అతినీలలోహిత కిరణం/సూర్య కాంతికి గురికావడం వంటివి కూడా కంటిశుక్లంను ప్రేరేపించడానికి కారణాలే. ఇక ఇతర కారణాలలో అతిగా ధూమపానం, దీర్ఘకాలిక మధుమేహం, దీర్ఘకాలిక స్టెరాయిడ్స్ వాడకం వంటివి కూడా ఉండవచ్చు. అలాగే ఆల్కహాల్ దుర్వినియోగం, ఊబకాయం, రేడియేషన్ థెరపీ మొదలైనవి కూడా ఉన్నాయి. ప్రమాదవశాత్తు కంటికి అయిన గాయాలు కూడా కంటిశుక్లం వృద్ధికి కారణం కావచ్చు. కొన్ని సార్లు పుట్టుకతో కూడా కంటిశుక్లం వచ్చే అవకాశం ఉంది. చాలా అరుదుగా పిల్లలలో అభివృద్ధి చెందే కంటిశుక్లంని డెవలప్‌మెంటల్ క్యాటరాక్ట్ అంటారు.గుర్తించాల్సిందే...కంటిశుక్లం నిదానంగా అభివృద్ధి చెందే గుణం కలిగి ఉంటుంది కాబట్టి ముందుగా జాగ్రత్త పడడం కష్టమవుతుంది. దీనిని ముందుగా గుర్తించడానికి రాత్రిపూట దృష్టికి అంతరాయం, తక్కువ కాంతిలో చూడటం కష్టతరం అవడం వంటి లక్షణాలు ఉపకరిస్తాయి. కంటి శుక్లం ఉన్న రోగులు సాధారణంగా లైట్ చుట్టూ ఒక కాంతిని చూస్తారు. అలాగే కంటి శుక్లం ఉన్నప్పుడు ప్రకాశవంతమైన లైట్ల మెరుపు బాధాకరంగా ఉంటుంది, కంటిశుక్లం ఉన్న వ్యక్తులు ప్రకాశవంతమైన సూర్యకాంతిలో సరిగ్గా చూడటం కష్టంగా ఉండవచ్చు లేదా రాత్రి సమయంలో కొన్నిసార్లు మరింత చెదిరిన దృష్టిని గమనించవచ్చు. వారికి ఇండోర్ లైట్లలో కూడా చూపు కష్టంగా ఉండవచ్చు. వీధి లైట్లు ఎదురుగా వచ్చే వాహనాల నుండి వచ్చే హెడ్‌లైట్ల వల్ల కలిగే కాంతి



కారణంగా రాత్రి సమయంలో డ్రైవింగ్ సమస్యగా మారవచ్చు. కంటిశుక్లం బాగు చేసేందుకు మందులతో చేయగలిగిన వైద్య చికిత్స లేదు. మసకబారిన చూపును, దృష్టిని పునరుద్ధరించడానికి శస్త్రచికిత్స ద్వారా కంటిశుక్లం తొలగించడమే మార్గం. . కంటిశుక్లం లక్షణాలు స్వల్పంగా ఉన్నట్లయితే, అద్దాలు లేదా కాంటాక్ట్ లెన్స్ అవసరం కావచ్చు, కానీ కాలక్రమేణా కంటిశుక్లం మరింత తీవ్రమవుతుంది. తర్వాత తర్వాత సాధారణ రోజువారీ కార్యకలాపాలకు కూడా ఇది ఆటంకం కలిగిస్తే శస్త్రచికిత్స చేయక తప్పదు. కంటిశుక్లం తొలగింపు శస్త్రచికిత్స ప్రక్రియను ఇంట్రాకోక్యులర్ లెన్స్ ఇంప్లాంటేషన్స్ తో ఫాకోఎమల్సిఫికేషన్ అంటారు. ఈ ప్రక్రియలో, కంటిశుక్లం వృద్ధి చెందిన అసలు లెన్స్, కృత్రిమ (ఇంట్రాకోక్యులర్ లెన్స్)తో భర్తీ చేయబడుతుంది. ఇది చాలా సురక్షితమైన ప్రక్రియ. ఈ శస్త్రచికిత్స తర్వాత కొన్ని రోజుల పాటు దురద, తేలికపాటి అసౌకర్యం కంటిలో నీరు కారడం వంటివి కనిపించవచ్చు.అయితే నేడు అందుబాటులో ఉన్న తాజా సాంకేతికతతో విజువల్ రికవరీ చాలా వేగంగా ఉంది. శస్త్రచికిత్స తర్వాత కోలుకునే కాలం ఒకరి నుండి మరొకరికి భిన్నంగా ఉండవచ్చు. కొంతమంది కొద్ది రోజుల్లోనే సాధారణ స్థితికి చేరుకుంటారు, మరికొందరికి కోలుకోవడానికి వారాలు పడుతుంది. ఇతరత్రా సమస్యలు లేనట్లయితే వైద్యులు ఒక వారం విశ్రాంతిని సిఫార్సు చేస్తారు. సాధారణంగా అయితే కొన్ని గంటలలోపే, కంటిలో కాలుష్యం లేదా ధూళి కణాలు ప్రవేశించకుండా నిరోధించడానికి రోగిని రక్షించే గ్లాస్ లేదా కంటికి ఐ ప్యాడ్‌తో ఇంటికి తిరిగి పంపుతారు.

# వంట నూనెను మళ్లీ మళ్లీ వాడుతున్నారా?

## ఎంత డేంజరో తెలుసా..

పెదవాల్తేరు(విశాఖపట్నం): ఇంట్లోను, హోటళ్లలోను ఒకసారి వినియోగించిన వంట నూనెను పదేపదే ఉపయోగించడం పరిపాటి. కానీ అలా చేయడం ఆరోగ్యానికి హానికరం అన్న విషయం చాలా మందికి తెలియదు. దీనిపై ఇప్పుడిప్పుడే అధికారులు కూడా అవగాహన కల్పిస్తున్నారు. వాడిన వంటనూనెతో తయారైన ఆహారం తీసుకోవడం ద్వారా గుండెజబ్బులు, లివర్ జబ్బులు, హైపర్‌టెన్షన్, అల్జీమర్ వంటి వ్యాధులు సోకుతాయని జిల్లా ఆహార భద్రత శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.చదవండి: మీకు తెలుసా?.. విద్యుత్ శాఖ నుంచి మెసేజ్‌లు రావు .కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొందిన ఎన్‌ఎస్‌ఆర్ ఇండస్ట్రీస్ ఒకసారి వాడిన వంట నూనెను కొనుగోలు చేస్తుంది. ఇప్పటికే విశాఖలోని పలు హోటళ్లలోను, గేటెడ్ కమ్యూనిటీ, అపార్ట్‌మెంట్లలోను వాడిన వంటనూనె సేకరణ కోసం డ్రమ్ములు కూడా ఏర్పాటు చేశారు. లీటర్ అయిల్‌కు రూ.30 వంతున చెల్లిస్తారు. అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, హోటల్ యజమానులు వాడిన వంటనూనె విక్రయాల కోసం సదరు సంస్థను సంప్రదించాలని ఆహార భద్రత శాఖ అధికారులు కోరుతున్నారు. ఈ నూనె సాయంతో బయోడీజిల్ తయారు చేస్తారు. ఫలితంగా పెరుగుతున్న చమురు ధరల నుంచి ఉపశమనం పొందవచ్చని అధికారులు చెబుతున్నారు.



# ఆరిక అన్నం అత్యంత

## బలవర్ధకమైన, ఔషధ గుణాలున్న ఆహారం..

ఆరిక అన్నం ఇంటిల్లిపాదికీ అత్యంత బలవర్ధకమైన, ఔషధ గుణాలున్న ఆహారం. ఖరీఫ్‌లో మాత్రమే సాగయ్యే చిరుధాన్య పంట ఆరిక మాత్రమే. ఆరిక 160–170 రోజుల పంట. విత్తిన తర్వాత దాదాపు 6 నెలలకు పంట చేతికి వస్తుంది. ఆరికలు విత్తుకోవడానికి ఆరుద్ర కార్తె (జూలై 5 వరకు) అత్యంత అనువైన కాలం.మొలిచిన తర్వాత 40–50 రోజులు వర్షం లేకపోయినా ఆరిక పంట నిలుస్తుంది. ఇతర పంటలు అంతగా నిలవ్వు. చిరుధాన్యాల్లో చిన్న గింజ పంటలు (స్మాల్ మిల్లెట్స్).. ఆరిక, కొర్ర, సామ, ఊద, అండుకొర్ర. ఆరిక మినహా మిగతా నాలుగు పంటలూ 90–100 రోజుల్లో పూర్తయ్యేవే.చిరుధాన్యాల సేంద్రియ సాగులో అనుభవజ్ఞుడు, వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన రైతు శాస్త్రవేత్త కొమ్మూరి విజయకుమార్ ‘సాక్షి సాగుబడి’కి వివరించారు. సేంద్రియ పద్ధతుల్లో ఆరికల సాగులో మెలకువలను ఆయన మాటల్లోనే ఇక్కడ పొందుపరుస్తున్నాం...ఆరిక విత్తనాలు ఒక్క వర్షం పడి తేమ తగలగానే మొలుస్తాయి. ఒక్కసారి మొలిస్తే చాలు. గొర్రెలు తిన్నా మళ్లీ పెరుగుతుంది ఆరికె మొక్క. మొలిచిన తర్వాత దీర్ఘకాలం వర్షం లేకపోయినా తట్టుకొని బతకటం ఆరిక ప్రత్యేకత. మళ్లీ చినుకులు పడగానే తిప్పుకుంటుంది. అందువల్ల సాధారణ వర్షపాతం కురిసే ప్రాంతాలతో పాటు అత్యల్ప వర్షపాతం కురిసే ప్రాంతాలకూ ఇది అత్యంత అనువైన పంట. నల్ల కంకి సమస్యే ఉండదు. ఆరిక పంటకు రసాయనిక ఎరువులు, పురుగుమందులు అవసరం లేదు. పొలాన్ని దుక్కి చేసుకొని మాగిన పశువుల దిబ్బ ఎరువు ఎకరానికి 4–5 ట్రాక్టర్లు(12 టన్నులు) వెదజల్లాలి. లేదా గొర్రెలు, మేకలతో మందగట్టడం మంచిది. గొర్రెలు, మేకలు మూత్రం పోసిన చోట ఆరిక అద్భుతంగా దుబ్బు కడుతుంది. శ్రీవరి సాగులో మాదిరిగా 30–40 పిలకలు వస్తాయి. పొలాన్ని దుక్కి చేసి పెట్టుకొని.. మంచి వర్షం పడిన తర్వాత ఆరికెలను విత్తుకోవాలి. వెదజల్లటం కన్నా గొర్రుతో సాళ్లుగా విత్తుకోవడం మంచిది. గొర్రుతో విత్తితే విత్తనం సమాన లోతులో పడుతుంది. ఒకరోజు అటూ ఇటుగా మొలుస్తాయి. ఒకేసారి పంటంతా కోతకు వస్తుంది. 8 సాళ్లు ఆరికలు విత్తుకొని, 1 సాలు కందులు, మళ్లీ 8 సాళ్లు ఆరికలు, ఒక సాలు ఆముదాలు విత్తుకోవాలి. ఎకరానికి 3 కిలోల ఆరిక విత్తనం కావాలి. కంది విత్తనాలు ఎకరానికి ఒకటిన్నర కిలోలు కావాలి. కిలోన్నర కందుల్లో వంద గ్రాములు సీతమ్మ జొన్నలు, 50 గ్రాములు తెల్ల / చేను గోగులు కలిపి విత్తుకోవాలి. ఎకరానికి 3 కిలోల ఆముదం విత్తనాలు కావాలి. ఎకరానికి పావు కిలో నాటు అలసందలు /బొబ్బర్లు, అర కిలో అనుములు, వంద గ్రా. చేను చిక్కుళ్లు ఆముదాలలో కలిపి చల్లుకోవాలి. ఆరికలు విత్తుకునేటప్పుడు కిలో విత్తనానికి 4 కిలోల గండ్ర ఇసుక కలిపి విత్తుకోవాలి. ఆరికల విత్తనాలు ఎంత సైజులో ఉంటాయో అదే సైజులో ఉండే ఇసుక కలిపి గొర్రుతో విత్తుకోవాలి. కందులు, ఆముదం తదితర విత్తనాలను అక్కిలి / అక్కిడి కట్టెలతో విత్తుకోవాలి. ఆరికలను మిశ్రమ సాగు చేసినప్పుడు పెద్దగా చీడపీడలేమీ రావు. కషాయాలు పిచికారీ చేయాల్సిన అవసరం రాదు.ఐదారు రకాల పంటలు కలిపి సాగు చేయడం వల్ల చీడపీడలు నియంత్రణలో ఉంటాయి. రైతు కుటుంబానికి కావాల్సిన అన్ని రకాల పంటలూ చేతికి వస్తాయి. ఆహార భద్రత కలుగుతుంది. కంది, సీతమ్మ జొన్న తదితర పంట మొక్కల పిలకలు తుంచేకొద్దీ మళ్లీ చిగుర్లు వేస్తూ పెరుగుతాయి. పక్షి స్థావరాలుగా కూడా ఇవి ఉపయోగపడతాయి. ఆరికలు ఎకరానికి ఎంత లేదన్నా 6–8 క్వింటాళ్లు, కందులు 3 క్వింటాళ్లు, ఆముదాలు 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. సందేహాలుంటే విజయకుమార్ (98496 48498)ను ఆంధ్రప్రదేశ్ రైతులు ఉ. 6–9 గం. మధ్యలో, తెలంగాణ రైతులు సా. 6–9 గం. మధ్య సంప్రదించవచ్చు.



# పంచదార, తేనె, ఆలివ్ ఆయిల్,

## నిమ్మ.. దెబ్బకు జిడ్డు వదులుతుంది!

### ఓజిగట వదిలించే స్క్రబ్

వర్షాకాలంలో పేరుకుపోయిన మృతకణాలతో ముఖం జిగటగా ఉంటుంది. ఈ జిగటను తొలగించే స్క్రబ్‌ను ఇంట్లోనే అత్యంత సులువుగా తయారు చేసుకోవచ్చు. అదెలాగో చూద్దాం...కప్పు పంచదారలో టీస్పూను తేనె, అరటీస్పూను నిమ్మరసం, టీస్పూను ఆలివ్ ఆయిల్ వేసి కలపాలి.

ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా అప్లై చేసి ఆరిన తర్వాత సున్నితంగా మర్దన చేసి నీటితో కడిగేయాలి.వారంలో రెండు సార్లు ఈ స్క్రబ్ అప్లై చేయడం వల్ల జిగటపోయి ముఖచర్మం ఆరోగ్యంగా, కాంతిమంతంగా కనిపిస్తుంది.

### సహజమైన క్లెన్సర్స్

ముఖం మరీ మురికిగా అనిపిస్తే పాలు, మీగడ, పెరుగు, మజ్జిగ ఏది అందుబాటులో ఉంటే దానిని పట్టించి మెల్లగా రుద్దాలి. ఇవి సహజమైన క్లెన్సర్స్.మార్కెట్‌లో దొరికే క్లెన్సింగ్ మిల్క్‌కు బదులుగా వీటిని వాడవచ్చు.రోజూ మామూలుగా ముఖాన్ని శుభ్రం చేస్తున్నప్పటికీ దుమ్ముకణాలు చర్మం లోపలి గ్రంథుల్లోకి వెళ్లి చర్మానికి పట్టేస్తాయి.అలాంటప్పుడు కూడా ఈ క్లెన్సర్‌ను వాడవచ్చు.



# ఈ అమ్మాయిని చూసి...

## అడవి ముచ్చటపడింది!

పిల్లలు ఇష్టంగా చదువుకుంటుంటే పెద్దలే కాదు ప్రకృతి కూడా ముచ్చటపడుతుంది. నిండు మనసుతో ఆశీర్వదిస్తుంది!‘నిద్ర సుఖం ఎరగదు’ అంటారు. విద్య కూడా అంతే! ఏసీ గదులలో, మెత్తని సోఫాలలో కూర్చుని చదివితేనే చదువు వస్తుందని ఏమీ లేదు. ఇలా ఎండలో, రాళ్లపై కూర్చొని చదువుకుంటే కూడా చదువు వస్తుంది. అదంతా మన ఆసక్తిపై ఆధారపడి ఉంటుంది. విషయంలోకి వెళితే..హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఒక అమ్మాయి ప్రకృతి ఒడిలో పాఠ్యపుస్తకం చదువుకుంటున్న ఫోటో పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రాను బాగా ఆకట్టుకుంది. ‘మన్‌డే మోటివేషన్స్’ ట్యాగ్‌లైన్‌తో సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఈ ఇన్‌స్పిరేషనల్ పోస్ట్ నెటిజనులను బాగా ఆకట్టుకుంది.‘ఈరోజు నేను హిమాచల్‌ద్రేశ్‌లోని సత్నా ప్రాంతానికి వెళ్లాను. అక్కడ చూసిన ఒక దృశ్యం నన్ను ఆశ్చర్యానందాలకు గురి చేసింది. ఒక అమ్మాయి శ్రద్ధగా చదువుకుటోంది. నోట్స్ రాసుకుంటోంది. పచ్చటి ప్రకృతి ఆమెను దీవిస్తున్నట్లుగా ఉంది. నిజం చెప్పాలంటే... ఈ దృశ్యాన్ని వర్ణించడానికి మాటలు దొరకడం లేదు’ అంటూ రాసి మురిసిపోయాడు దూబే.‘నిజానికి పిల్లలకు నాలుగు గోడల మధ్య కాకుండా పచ్చటి ప్రకృతి మధ్యే విద్య నేర్పించాలి. ఇలా చేస్తే వారికి ప్రకృతి విలువ తెలుస్తుంది. పర్యావరణ స్పృహ బాల్యం నుంచే కలుగుతుంది. గోడలు లేని బడిలో మనసు విశాలం అవుతుంది. తాత్విక విద్యావేత్తలు ఇదే విషయాన్ని చెప్పారు’ అంటుంది ఒక యూజర్.పెద్దల పోరు భరించలేక చదువుకుంటున్నట్లు కాకుండా... చాలా ఇష్టంగా చదువుకుంటున్నట్లుగా ఉంది.



# పాకిస్థాన్‌లోని శక్తిపీఠం

# హింగ్లాజ్ దేవీ ఆలయం

పురాణ గాథలు, ఆచారాల పరంగా లయకారకుడైన పరమ శివుడి అర్ధాంగి పార్వతిదేవిని ఆరాధించే ఆలయాలు ఉన్న మహిమాన్విత ప్రదేశాలను శక్తి పీఠాలుగా పేర్కొంటారు. అసలు శక్తి పీఠాలు ఎన్ని? మనదేశంలో చాలామందికి తెలిసిన శక్తి పీఠాలు 18. అయితే, 'ప్రాణేశ్వరీ ప్రాణధాత్రీ పంచాశత్పీఠరూపిణీ' అని లలితా సహస్రనామావళి 51శక్తి పీఠాలు ఉన్నట్లు చెబుతోంది. పురాణ గ్రంథాలను పరిశీలిస్తే, 108 శక్తి పీఠాలు ఉన్నట్లు తెలియజేస్తున్నాయి. కాళీ పురాణంలో 18 శక్తి పీఠాల గురించి చెబితే, దేవీ భాగవతంలో 66 శక్తి పీఠాలు ఉన్నట్లు చెప్పారు. శక్తి పీఠాలను అర్థం చేసుకోవడానికి



పురాణ ప్రాతిపదిక కొంత మేరకు ఉపయోగపడితే, ఉపాసన పరమైన శాస్త్రం మరికొంత ఉంటుంది. యోగశాస్త్రంలోనూ, మంత్రశాస్త్రంలోనూ ఈ శక్తి పీఠాల ప్రస్తావనం ఉంది. చైతన్యానికి ఆవాసం మానవ దేహం. 51 శక్తులు మన శరీరంలో అంతర్లీనమై ఈ దేహాన్ని నడిపిస్తున్నాయని చెబుతారు. కళ్లు, చెవులు, పాదాలు, చేతులు ఇలా ప్రతిది ఒక శక్తికి ప్రతీక. అవన్నీ కలిసిన దేహమే శక్తి రూపం.

లంకాయాం శంకరీదేవీ, కామాక్షీ కాంచికాపురే
ప్రద్యుమ్నే శృంగళాదేవీ, చాముండీ క్రౌంచపట్టణే
అలంపురే జోగులాంబా, శ్రీశైలే భ్రమరాంబికా
కొల్హాపురే మహాలక్ష్మీ, మాహుర్యే ఏకవీరికా
ఉజ్జయిన్యాం మహాకాళీ, పీఠిక్యాం పురుహూతికా
ఓఢ్యాయాం గిరిజాదేవి, మాణిక్యా దక్షవాటికే
హరిక్షేత్రే కామరూపా, ప్రయాగే మాధవేశ్వరీ
జ్వాలాయాం వైష్ణవీదేవీ, గయా మాంగళ్యగౌరికా
వారాణస్యాం విశాలాక్షీ, కాష్మీరేషు సరస్వతీ
అష్టాదశ సుపీఠాని యోగినామపి దుర్లభమ్
సాయంకాలే పఠేన్నిత్యం, సర్వశత్రువినాశనమ్
సర్వరోగహరం దివ్యం సర్వ సంపత్కరం శుభమ్



ఇలా దేశంలోని అష్టాదశ శక్తి పీఠాల గురించి మనకు ఈ శ్లోకం తెలియజేస్తుంది. అయితే, 51 శక్తి పీఠాల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు అందులో తప్పకుండా ఉండే శక్తి పీఠం హింగ్లాజ్ దేవి. ప్రస్తుత పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ రాష్ట్రంలో ఉందీ శక్తి పీఠం. పాకిస్థానీయులు ఈ ఆలయాన్ని నానీ మందిరంగా పిలుస్తారు.

**ఇది పురాణగాథ :** దక్ష ప్రజాపతి కుమార్తె సతీదేవి (దాక్షాయణి). కైలాస పర్వతంపై నిత్యం ధ్యానంలో ఉండే పరమశివుడిని చూసి మోహిస్తుంది. ఆ లయకారుడినే తన ప్రాణనాథుడిగా భావిస్తుంది. తండ్రి మాటను కాదని, దేవదేవుడిని వివాహమాడుతుంది. తన నిర్ణయానికి విరుద్ధంగా శివుడిని పరిణయమాడటం ఇష్టం లేని దక్షుడు కోపంతో బృహస్పతియాగాన్ని తలపెడతాడు. దేవతలందరినీ ఆహ్వానిస్తాడు కానీ, తన కుమార్తె సతీదేవి, అల్లుడు పరమేశ్వరుడిని మాత్రం పిలవడు. తండ్రి యాగానికి వెళ్తానని సతీదేవి బయలుదేరుతుంది. పిలుపు రాకుండా వెళ్లడం శ్రేయస్కరం కాదని, శివుడు వారించినా, 'పుట్టింటి వారు ప్రత్యేకంగా పిలవాలా ఏంటీ' అని ప్రమథగణాలను వెంటబెట్టుకుని యాగానికి వెళ్తుంది. అక్కడ అందరి ముందు శివుడిని దక్షుడు అవమానిస్తాడు. శివనింద సహించలేక సతీదేవి యోగాగ్నిలో భస్మమైపోతుంది. సతీదేవి మరణ వార్త విన్న శివుడు ఆగ్రహంతో ఊగిపోతాడు. ప్రమథ గణాలతో కలిసి శివ తాండవం చేస్తూ దక్షయగ్నాన్ని భగ్నం చేస్తాడు. కానీ, సతీ వియోగ దుఃఖంతో ఆమె మృత శరీరాన్ని అంటిపెట్టుకుని జగద్రక్షణ కార్యాన్ని మానేస్తాడు. దీంతో దేవతలు వెళ్లి, విష్ణుమూర్తికి మొరపెట్టుకుంటారు. దేవతల ప్రార్థన మన్నించిన శ్రీమహావిష్ణువు తన సుదర్శన చక్రంతో సతీదేవి దేహాన్ని ఖండాలుగా చేసి, శివుడి కర్తవ్యాన్ని గుర్తు చేస్తాడు. సతీదేవి శరీర భాగాలు పడిన ప్రదేశాలనే శక్తి పీఠాలుగా భక్తులకు, ముఖ్యంగా తంత్ర సాధకులకు ఆరాధాన క్షేత్రాలు అయ్యాయి. వాటిలో శిరో భాగం(బ్రహ్మ రంధ్రం' హింగోళమనే ప్రదేశంలో పడింది. అదే ఇప్పుడు పాకిస్థాన్‌లో ఉన్న శక్తి ఏ ం.ీ ం

హింగ్లాజ్ దేవి ఆలయం. ప్రతి శక్తి పీఠంలోను దాక్షాయణీ మాత భైరవుని (శివుని) తోడుగా దర్శనమిస్తుంది.మరొక స్థల పురాణం ప్రకారం త్రేతాయుగంలో విచిత్రుడు అనే సూర్యవంశానికి చెందిన క్షత్రియ రాజుకు హింగోళుడు, సుందరుడు అనే కుమారులు పుడతారు. వీరు ప్రజలను, రుషులను పీడించి హింసిస్తుంటారు. ఆ రాకుమారుల బారి నుంచి తమను రక్షించవలసిందిగా ప్రజలు శివుడిని ప్రార్థిస్తారు. శివుని ఆజ్ఞానుసారం గణపతి సుందరుడిని సంహరిస్తాడు. దాంతో రెచ్చిపోయిన హింగోళుడు మరింత విజృంభించి ప్రజలను కష్టాలకు గురిచేస్తాడు. బెంబేలెత్తిన ప్రజలు పరాశక్తిని ఆశ్రయిస్తారు. శక్తి అతడిని వెంటాడుతూ ఈ గుహలలో తన త్రిశూలంతో సంహరిస్తుంది. చనిపోయే ముందు హింగోళునికి ఇచ్చిన వరం ప్రకారం ఆ ప్రాంతంలో కొలువై అతడి పేరుతో హింగుళాదేవిగా ప్రసిద్ధి చెందింది.

మరో ఇతిహాసం ప్రకారం పరశురాముడు క్షత్రియ సంహారం చేస్తున్నప్పుడు 12 మంది క్షత్రియులకు బ్రాహ్మణ వేషం వేసి పరశు రాముడి బారి నుంచి కాపాడతారు. ఆ క్షత్రియుల సంతతి తరువాతి కాలంలో బ్రహ్మ క్షత్రియులుగా పిలువబడుతున్నారు. ఈ బ్రహ్మక్షత్రియుల కులదేవత హింగుళాదేవి.మరో కథనం ప్రకారం దధీచి మహర్షి రత్నసేనుడు అనే సింధుదేశ రాజును పరశురాముడి బారి నుంచి రక్షించడానికి ఆశ్రయమిస్తాడు. దధీచి ఆశ్రమంలో లేని సమయం చూసి పరశురాముడు రత్నసేనుడిని సంహరిస్తాడు. రత్నసేనుడి కుమారులను



బ్రాహ్మణ వటువులుగా భావించి వదిలివేస్తాడు. వారిలో జయసేనుడు సింధు రాజ్యానికి వెళ్లి పరిపాలన కొనసాగించాడు. పరశురాముడు అతడిని మట్టుపెట్టడానికి వచ్చినప్పుడు దధీచి మహర్షి ప్రసాదించిన హింగుళా దేవీ మంత్ర ప్రభావంతో కాపాడబడతాడు. ఈ దేవి జయసేనుడిని కాపాడటమే కాక పరశురాముని క్షత్రియవధను నిలిపివేయమని ఆజ్ఞాపిస్తుంది. ఇక రామాయణం ప్రకారం, రావణ వధ తర్వాత రాముడు బ్రహ్మ హత్యదోష నివారణ కోసం హింగ్లాజ్ దేవిని సందర్శించాడని చెబుతారు.



**ఎక్కడ ఉంది :** భారత స్వాతంత్ర్యానంతరం ముస్లిం మెజార్టీ ఉన్న ప్రాంతంగా పాకిస్థాన్ ప్రత్యేక దేశంగా ఆవిర్భవించింది. అయితే, వేదకాలం నుంచి ఆ ప్రాంతమంతా భారత దేశంలో అంతర్భాగం. అక్కడ కూడా హిందూమతం దేదీప్యమానంగా వెలిగింది. ఎన్నో హిందూ ఆలయాలు అక్కడ ఉన్నాయి. అయితే, ఇప్పుడు ఆ దేశం మొత్తం జనాభాలో హిందూ జనాభా 1.5శాతం మాత్రమే. దేశ విభజన తర్వాత చాలా తక్కువ మంది మాత్రమే అక్కడ ఉండిపోయారు. అయినా, ఇప్పటికీ పలు హిందూ ఆలయాలు పాకిస్థాన్‌లో ఉన్నాయి. వాటిలో హింగ్లాజ్ దేవి ఆలయం ఒకటి. హింగ్లాజ్ దేవిని ముస్లింలు బీబీ నానీగా పిలుస్తారు. పలువురు ముస్లింలు హింగ్లాజ్ దేవిని పూజిస్తారు కూడా. పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ తూర్పు ప్రాంతానికి పశ్చిమ ప్రాంతానికి మధ్యలో హింగ్లాజ్ దేవి ఆలయం ఉంది. కరాచీ నుంచి 250కి.మీ. ప్రయాణించాల్సి ఉంటుంది. రోడ్డు మార్గం ద్వారానే ఆలయానికి చేరుకోవాలి.

**వసంత కాలంలో జాతర :** ఏటా ఏప్రిల్ మాసంలో నాలుగు రోజులపాటు ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆ సమయంలో సాధువులు, హఠయోగులు హింగ్లాజ్ దేవిని కొలుస్తారు. అనేక మంది భక్తులు ఉత్సవాల సందర్భంగా ఈ దేవతను కొలిచి మొక్కు బడులు చెల్లించుకుంటారు. స్థానిక ముస్లింలు ఈ ఉత్సవాలను నానీకీ హజ్ అని పిలుస్తారు. హింగ్లాజ్ దేవి ఉత్సవాలు జరిగే సమయంలో భక్తులు పాదయాత్రగా వెళతారు. ఎందుకంటే ఎడారి ప్రాంతాన్ని తలపించే ఆ రహదారి గుండా వెళ్తే అక్కడ వీచే వేడి గాలులు శరీరాన్ని తాకి చేసిన పాపాలను పోగొడతాయని వారి నమ్మకం. అలా పవిత్రమైన దేహంతో అమ్మవారిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని భావిస్తారు. ఒకప్పుడు కేవలం కాలినడకన మాత్రమే అక్కడకు వెళ్లాల్సి వచ్చేది. ఆ తర్వాత ఒంటెలు, గాడిదలపై ప్రయాణించి ఆలయానికి చేరుకునేవారు. 2004 తర్వాత ప్రభుత్వం ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో వాహనాల్లో నేరుగా దేవి ఆలయానికి చేరుకోవచ్చు. అయితే, సంప్రదాయం పాటించే వారు ఇప్పటికీ హింగ్లాజ్ దేవి ఆలయానికి నడిచి వెళ్తారు. అలా ఆలయ సమీపానికి చేరుకున్న భక్తులు అక్కడ ప్రవహించే హింగ్లోజ్ నదిలో స్నానమాచరించి దేవిని దర్శించుకుంటారు. హింగ్లాజ్ దేవిని దర్శించుకున్న తర్వాత భక్తులు అక్కడి సమీపంలో ఉన్న చంద్రగప్, కందేవారీ అనే బురదతో కూడిన అగ్నిపర్వతంపైకి వెళ్తారు. ఆ బురదలో పూలు చల్లి, తమ వెంట తెచ్చుకున్న కొబ్బరి కాయలను అందులో ముంచుతారు. బురద అంటిన ఆ కొబ్బరి కాయలను ఇంటిలో పెట్టుకుంటే శుభాలు జరుగుతాయని మరికొందరి నమ్మకం. కొందరు ఆ బురదను శరీరానికి పూసుకుంటారు. మరి



కొందరు ఆ బురదతో చిన్న ఇళ్లు కడతారు. అలా చేస్తే వారి సొంత ఇంటి కల నిజమవుతుందని విశ్వాసం. హింగ్లాజ్ దేవి ఆలయం చుట్టూ గణేశ్‌దేవ, కాళీ మాత, గురుఘోరక్ నాథ్ ధూని, బ్రహ్మకుధ్, తిర్‌కుంద్, గురు నానక్‌రావ్, రామ్‌జరోఖా బేతక్, అనిల్‌కుద్, చౌరాసీ పర్వతం, చంద్రగూప్, అఘోరి పూజ తదితర ఆలయాలు, ప్రార్థనా ప్రదేశాలు ఉన్నాయి.

**కర్తార్‌పూర్ కారిడార్‌లా..** సిక్కులకు కర్తార్‌పూర్ కారిడార్‌లా భారతదేశంలోని హిందువులు హింగ్లాజ్‌దేవిని దర్శించుకోవడానికి కారిడార్‌ను ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. భాజపా మాజీ ఎంపీ తరుణ్ విజయ్ ఇదే విషయంపై ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. హింగ్లాజ్ దేవి ఆలయానికి కారిడార్‌ను ఏర్పాటు చేస్తే, ఇరుదేశాలు పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. హింగ్లాజ్ దేవిని తమ కులదైవంగా భావించే వాళ్లు భారత్‌లో అనేకమంది ఉన్నారని, అలాంటి వాళ్లు ఆ దేవిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందని ఆయన విన్నవించారు.






**గోపీచంద్ 'సాహసం' :**

ఒకప్పుడు హింగ్లాజ్‌దేవి ఆలయం గురించి తెలుగువారికి పెద్దగా తెలియదు. గోపీచంద్ కథానాయకుడిగా చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వంలో వచ్చిన 'సాహసం' చిత్రం ఈ ఆలయ ఇతివృత్తంగా సాగుతుంది

. ఓం హింగుళే పరమ హింగుళే
అమృతరూపిణీ తనుశక్తి
మనః శివే శ్రీ హింగుళాయ నమః స్వాహా

## రెండు రోజుల్లో రూ. 243 కోట్లు..
## బాక్సాఫీస్ వద్ద 'దేవర' ర్యాంపేజ్




ఎన్టీఆర్ కథానాయకుడిగా, కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం దేవర. ఆరేండ్ల తర్వాత ఎన్టీఆర్ సోలోగా రావడంతో అటు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. అయితే ఈ సినిమా మొదటిరోజే నుంచే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది. వరల్డ్ వైడ్‌గా ఫస్ట్ రోజే రూ. 172 కోట్ల కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు కూడా అదే జోరును చూపించింది. రెండో రోజు ఏకంగా రూ.71 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో రెండు రోజుల్లో రూ.243 కోట్లు వసూళ్లను సాధించింది. ఈరోజు అదివారం హాలీడే కావడం దసరా సెలవులు వస్తుండటంతో ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ సినిమాలో జాన్వీకపూర్ కథానాయికగా నటించగా. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించాడు. నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పించగా.. మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె సంయుక్తంగా నిర్మించారు.

# జాన్వీ కపూర్ కాస్త జాగ్రత్తపడాలి..!

- దేవర చిత్రంలో తంగం పాత్రలో కనిపించిన జాన్వీ
- అందాల ప్రదర్శనకే ఆ పాత్ర పరిమితం
- నిరాశలో జాన్వీ అభిమానులు

ఎన్టీఆర్–కొరటాల శివ కలయికలో రూపొందిన చిత్రం 'దేవర'. జనతా గ్యారేజ్ తరువాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం కావడంతో ఈ చిత్రంపై మంచి బజ్ ఏర్పడింది. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం మంచి ఓపెనింగ్స్‌ను సాధించింది. ఉభయ తెలుగు రాష్ట్రల్లోనే కాకుండా విదేశాల్లో కూడా రికార్డుల కలెక్షన్లను సాధిస్తోంది. మొదటి రోజు వసూళ్లతో పాటు రెండో రోజు కలెక్షన్లు కూడా నిలకడగానే వున్నాయని తెలిపారు మేకర్స్. ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడిగా నటించారు ప్రముఖ నటి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్. ఇది తెలుగులో ఆమెకు తొలిచిత్రం. గతంలో జాన్వీని తెలుగులో నటింపజేయాలని పలువురు దర్శక, నిర్మాతలు ప్రయత్నించినా కుదరలేదు. ఎట్టకేలకు దేవరతో ప్రేక్షకుల ముందుకొచ్చారు ఈ అందాలభామ. ఈ చిత్రంలో తంగం పాత్రలో గ్లామర్‌గా కనిపించారు జాన్వీ. అయితే ఈ చిత్రంలో జాన్వీ పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత లేదని, ఆ క్యారెక్టరైజేషన్ కూడా సరిగ్గా లేదని విమర్శలు వస్తున్నాయి. కేవలం పాటలో జాన్వీ అందాల ప్రదర్శనకే పరిమితమైందని అంటున్నారు. తొలిసినిమాలో కచ్చితంగా ఆమె తన నటనతో ఆకట్టుకుంటుదని, కెరీర్‌లో తొలి చిత్రం ప్రత్యేకంగా వుంటుందని ఆశించిన ఆమె అభిమానులను దేవర డిజప్పాయింట్ చేసిందని అంటున్నాయి సినీ వర్గాలు. ఇకనైనా అంగీకరించబోయే సినిమాల్లో జాన్వీ తన పాత్రల విషయంలో కేర్ తీసుకోవాలసిన అవసరం వుందని కోరుకుంటున్నారు ఆమె అభిమానులు. ఇక త్వరలోనే జాన్వీకపూర్, రామ్‌చరణ్–బుచ్చిబాబు కలయికలో రూపొందనున్న చిత్రం షూటింగ్‌లో జాయిన్ కాబోతుంది.



# అలియా భట్ 'జిగ్రా' తెలుగు ట్రైలర్ రిలీజ్




రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ నటి అలియా భట్ నటిస్తున్న తాజా చిత్రం 'జిగ్రా' . ఈ సినిమాను ధర్మ ప్రోడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మిస్తుండగా.. మౌనిక ఓ మై డార్లింగ్ సినిమా ఫేం వసన్ బాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 11న విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడటంతో ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాను తెలుగులో కూడా విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి 'జిగ్రా' తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. రాఖీ కట్టి తన అక్కకు ఏ కష్టం వచ్చిన చూసుకుంటాను అంటారు సోదరులు. కానీ ఇక్కడ తన తమ్ముడికి కష్టం వస్తే.. అతనికి ఎలాంటి హానీ జరగకుండా కాపాడుకుంటానని అలియా భట్ ఒక అక్కగా ప్రమాణం చేస్తుంది. అయితే అసలు తన తమ్ముడికి వచ్చిన కష్టం ఏంటి. అక్కగా అలియా ఏం చేసింది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. 'ఆర్చీస్' చిత్రంలో కీలక పాత్ర పోషించినవేదాంగ్ రైనా అలియా భట్ తమ్ముడిగా నటిస్తుండగా.. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

# విశ్వక్‌సేన్ వరుస సినిమాలు ఒప్పుకోవడానికి ఇదే రీజన్!

తెలుగు సినీ పరిశ్రమలో ఎటువంటి నేపథ్యం లేకుండా దూసుకొచ్చిన యువ క్రేజీ కథానాయకుల్లో విశ్వక్‌సేన్ ఒకరు. ఫలక్‌నామా దాస్, ఈ నగరానికి ఏమైంది, హిట్ చిత్రాలతో కుర్రకారులో మంచి ఇమేజ్‌ను పెంచుకున్నాడు ఈ అగ్రెసివ్ హీరో. తన ప్రతి చిత్రం ప్రమోషన్స్ టైమ్‌లో ఏదో ఒక మ్యాజిక్ చేసి సినిమాకు మంచి బజ్‌ను తెచ్చిపెట్టుకోవడం ఈ హీరోలో వున్న మరో ప్రత్యేకత. ఇటీవల సరైన కమర్షియల్ హిట్ లేక సతమతమవుతున్నాడు విశ్వక్. అయినా కూడా విశ్వక్‌సేన్ మార్కెట్‌కు వచ్చిన ధోకా ఏమీ లేదు. ఆల్‌మోస్ట్ తన పారితోషికాన్ని డబుల్ చేసి మరి నిర్మాతల దగ్గర వసూలు చేస్తున్నాడు. అంతేకాదు ఇప్పుడున్న పాపులారిటీని, క్రేజ్‌ను క్యాష్ చేసుకునే పనిలో వున్నాడు విశ్వక్, ప్రస్తుతం ఈ యువ హీరో మెకానిక్ రాకీ అనే చిత్రంతో పాటు లైలా అనే సినిమాను చేస్తున్నాడు.ఈ చిత్రాలతో పాటు మరో మూడు సినిమాలు వరుసగా అంగీకరించాడు. అంతేకాదు ఈ సినిమాలన్నీ వచ్చే సంవత్సర పూర్తయ్యే లోపు పూర్తిచేసి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఇదంతా విశ్వక్ తన బ్యాంక్ బ్యాలెన్స్ పెంచుకునే ప్రణాళిక అని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. సక్సెస్, పాపులారిటీ వున్నప్పుడు నాలుగు రాళ్లు వెనకేసుకోవాలనేది విశ్వక్ ప్లాన్. ఎందుకంటే వన్స్ చరిష్మా, సక్సెస్ లేకపోతే సినీ పరిశ్రమలో పట్టించుకునే నాథుడే వుండడు. సో ఏది ఏమైనా విశ్వక్‌ది తెలివైన నిర్ణయమే అంటున్నారు సినీ వర్గాలు.



## మాయ చేస్తున్న అప్సరా రాణి.. ఏం మాయని సాంగ్‌కు సూపర్ రెస్పాన్స్

అప్సరా రాణి, విజయ్‌శంకర్, వరుణ్‌సందేశ్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం 'రాచరికం'. అప్సరా రాణి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సురేష్ లంకపల్లి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన అప్సరా రాణి స్పెషల్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇటీవలే ఈ చిత్రం నుంచి ఏం మాయని మాయని మాయని మంత్రం చేశావే.. అంటూ సాగుతున్న ఈ పాటలో అప్సరా రాణి రొమాంటిక్ లుక్‌తో మాయ చేస్తూ కుర్రకారును ఫిదా చేస్తుంది.

వెంగీ రాస్తూ.. సంగీతం అందించిన ఈ పాటను హరిచరణ్ పాడాడు. ఈశ్వర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో అప్సరా రాణి సంప్రదాయ కుటుంబా నికి చెందిన అమ్మాయిగా కనిపించనుందని ఇన్‌సైడ్ టాక్.థ్రిల్లింగ్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హైపర్ ఆది, రంగస్థలం మహేష్, విజయ రామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## ఎన్నో ఉచిత పథకాలు అమలవుతున్న

# తగ్గని యాచక వృత్తి

- మాఫియాగా మారిన యాచకవృత్తి - ఉత్తరభారతం నుండి వచ్చిన వారే అధికం
- సొంత అడ్డాలుగా ట్రాఫిక్ సిగ్నల్స్ - స్థానిక యాచకులపై దాడులు
- పునరావాసం కల్పించి యాచకత్వాన్ని రూపుమాపాలి
- ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద శారీరక లోపం ఉన్నవారిలా యాచించడం
- రాష్ట్రంలో 140 కోట్లకు పైగానే యాచకుల లావాదేవీలు
- 80 కోట్ల మందికి ఉచిత ఫథకాలు అమలు చేస్తుండగా లక్షల మంది యాచకుల పునరావాసం కష్టం కాదు
- యాచక వృత్తి నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోరవ చూపాలి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశం ఆర్థిక పురోగతి సాధించినా, ప్రభుత్వం ఎన్నో ఉచిత పథకాలు అమలు చేస్తున్నప్పటికి ఇంకా యాచక వృత్తి కొనసాగుతుండడానికి దేశంలో లోతుగా పాతుకుపోయిన సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలే కారణం. తెలంగాణలో యాచకుల ద్వారా ఏటా 140 కోట్లకు పైనే లావాదేవీలు జరుగుతున్నాయనేది ఆశ్చర్యకరమైన విషయం. రాష్ట్రంలో యాచక వ్యవస్థను కొనసాగించరాదంటు వచ్చిన డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ముఖ్యంగా హైదరాబాద్ మహనగరంలో ఎక్కడ చూసినా యాచకులు కనిపిస్తున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర శారీరక లోపం వున్నవారిలా నటిస్తు యాచిస్తు ఉన్నారు. అయితే హైదరాబాద్‌లో యాచకవృత్తిలో ఉన్న వారిలో అధికశాతం ఉత్తర భారతదేశం నుంచి వచ్చిన వారే ఎక్కువగా ఉన్నారు. వీరందరు వందల సంఖ్యలో ఐకమత్యంగా ఉండి ప్రతిరోజు తెల్లవారగానే తమ సొంత ఆటోలలో వివిధ సిగ్నల్స్ దగ్గరకు చేరి బాగా చీకటి పడే వరకు అక్కడే యాచిస్తారు. చీకటి పడ్డాక వారిని ఆటో వచ్చి పికప్ చేసుకుంటుంది. ఉత్తర భారతదేశం నుంచి వచ్చే యాచకులు తమ అడ్డాలైన సిగ్నల్స్ దగ్గర యాచించే స్థానిక బిచ్చగాళ్ళను తన్ని తరిమేస్తుండడం గమనార్హం. ఉత్తర భారతదేశం నుంచి వచ్చే యాచకుల సంఖ్యాబలం ఎక్కువగా వుండటం వల్ల స్థానికంగా వుండే ఒక్కరిద్దరు బిచ్చగాళ్ళు వారిని ఎదిరించలేక వేరే ప్రాంతాలను వెతుక్కుంటు వెళ్ళిపోతున్నామని కొంత మంది ఆవేదన వ్యక్తం చేసారు. ఇదిలాఉండగా సినిమాల్లో చూపించినట్టుగా వడ్డీలకు డబ్బులు తిప్పే బిచ్చగాళ్ళు, లక్షల విలువగల ఆస్తులున్న బిచ్చగాళ్ళు కూడా ఉన్నారని సమాచారం. హైదరాబాద్‌లో పెరిగిపోయిన బిచ్చగాళ్ళ వ్యవస్థను రూపుమాపాలనే ప్రయత్నాలు ఎప్పటి నుంచో జరుగుతున్నను అవి ఇంత వరకు కార్యరూపం దాల్చలేదు. దేశ జనాభలో 80 కోట్ల మంది ఉచిత ఆహార ధాన్యాలు అందుకుంటున్న తరుణంలోయాచక వృత్తిలో ఉన్న లక్షల మందికి పునరావాసం కల్పించడం ఏమంత కష్టమైన పని కాదు. యాచకులు అధిక సంఖ్యలో కనిపిస్తున్న ప్రాంతాల గుర్తించి వారందరికి ఆధార్ కార్డుల జారీ చేసి పునరావాసం కల్పించి యాచకత్వం నుండి బయటపడే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశం వేగంగా అభివృద్ది పథం వైపు పురోగమిస్తుండడతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు పరుస్తున్నప్పటికీ యాచకవృత్తి



కొనసాగడానికి సమాజంలో లోతుగా పాతుకుపోయిన సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలే కారణం. యాచకవృత్తులో ఉన్న వారిలో జీవన పోరాటం సాగిస్తున్న మహిళలు, బాలలు, ట్రాన్స్ జెండర్లు, వృద్ధులు కూడా ఉన్నారు. ఒకప్పుడు సమాజంలో దానధర్మాలు చేయడం, స్వీకరించడం రెండు ఆధ్యాత్మిక జీవనంలో భాగంగా ఉండేవని, కాని నేడు ధర్మం అనే పదం దాని విడిపోయింది. సంఘ వ్యతిరేక శక్తులు మనుషులను అక్రమంగా అపహరించి యాచకులుగా మార్చడం వంటి చర్యలే యాచక వృత్తి ప్రబలడానికి బలమైన కారణం. తాము చెరబట్టిన వారి నుంచి అధిక మొత్తంలో ధనం ఆర్జించడమే ఈ సంఘ వ్యతిరేకుల లక్ష్యం. ఇదిలాఉండగా సామాజిక నిర్లక్ష్యం కారణంగా దివ్యాంగులు తమ రోజువారీ జీవనం కోసం ఇతరులపై ఆధారపడి యాచకవృత్తి చేపట్టడం తప్పని పరిస్థితిగా మారింది. ఇలాంటి వారందరి మానవ హక్కులను సంరక్షించడానికి వారికి గౌరవం, న్యాయం దక్కేలా చేసే క్రమంలో సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతున్న వ్యక్తుల జీవనోపాధి కోసం యాచక వృత్తిలో ఉన్న వ్యక్తుల పునరావాసంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యాచకత్వ నిర్మూలన, యాచకత్వంలో ఉన్న వారి జీవన నాణ్యత పెంపునకు వ్యూహాలు రూపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు చోరవచూపల్సిన అవసరం ఉంది. ప్రత్యేకించి పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరిచేందుకు నీరు, నీడ కూడు, విద్యుత్ వంటి ప్రాథమిక వసతులు అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేసి యాచకులకు పునరావాసం కల్పిస్తే యాచకకత్వాన్ని కొంత మేరకు తగ్గించవచ్చు. దీనికోసం పౌర సమాజ సంస్థలు, సహాసమాజ భాగస్వాములందరు కలిసికట్టుగా కృషి చేసినట్టయితే వారికి పునరావాసం కల్పించడం కష్టమైన పనేం కాదు. గతంలో లాగా యాచకులకు శిక్షలు విధించడం మాని పునరావాసంపై దృష్టి సారించాలని, ఇలాంటి మార్పు యాచక సమస్యకు మరింత సమర్థవంతమైన, మానవతా పూర్వకమైన మార్గం చూపుతుందని పలువురు స్పష్టం చేసారు.

# అసలు ఆ నిర్ణయమే తీసుకోలే

- హైడ్రా కూల్చివేతలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కామెంట్లు
- బఫర్ జోన్లలోని నిర్మాణాల కూల్చివేతలపై నిర్ణయం తీసుకోలేదన్న భట్టి
- పేదలను ముందుపెట్టి బిల్డర్లే ఇష్యూ చేస్తున్నారని వ్యాఖ్య

**హైదరాబాద్** హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను రక్షించటమే లక్ష్యంగా ఆక్రమణలపై హైడ్రా బుల్డోజర్లు దండెత్తుతున్నాయి. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లతో పాటు ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను నిర్దాక్షిణ్యంగా కూల్చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని ప్రాంతాల్లో సామాన్యులు నిర్మించుకున్న కట్టడాలు కూడా ఈ బుల్డోజర్ ఆపరేషన్‌లో నేలమట్టం అవుతున్నాయి. అయితే ఇప్పటికే చాలా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేపట్టిన హైడ్రాపై మొదట్లో అభినందించినవారే ఇప్పుడు తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తుండటం గమనార్హం. అందుకు కారణం సామాన్యులపైకి బుల్డోజర్లను ఎక్కుపెట్టటమే. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేయటం సంచలనంగా మారింది. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సదరన్ కాలిఫోర్నియా తెలుగు కమ్యూనిటీ, స్థానిక కాన్సుల్ జనరల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఇందులో భాగంగా ఈ హైడ్రా కూల్చివేతలు, మూసీ సుందరీకరణపై కూడా పలు వ్యాఖ్యలు చేశారు భట్టి విక్రమార్క. నగరంలో చెరువులు లేకపోతే.. వరదలు వచ్చినప్పుడు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. ఇటీవల ఏపీలోని విజయవాడం నగరం వరదల్లో చిక్కుకుపోయిన పరిస్థితులు హైదరాబాద్‌లోనూ ఏర్పడే ప్రమాదం ఉందని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. నదీ గర్భంలో ఇండ్ల నిర్మాణాలు చేస్తున్నారని వీటికి అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్ తరాలకు పెద్ద ప్రమాదం వాటిల్లుతుందని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. అయితే హైదరాబాద్‌లో కూల్చివేతల విషయంలో పేదవాళ్లను అడ్డంపెట్టి బిల్డర్స్ నిర్మాణాలు చేపట్టి వ్యాపారం చేస్తున్నారన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడడం ప్రభుత్వం బాధ్యత అని చెప్పుకొచ్చార. ప్రభుత్వం ఆస్తులు కాపాడడం సర్కారు బాధ్యత అని అందులో భాగంగానే చెరువులను రక్షించి భవిష్యత్తు తరాలకు అందించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. వందల చెరువులు కనపడకుండా పోయాయని కనీసం ఉన్న చెరువుల్లో అయినా నిర్మాణాలు జరగకుండా అయినా ఆపాలనేది తమ ప్రభుత్వ ప్రయత్నమని చెప్పుకొచ్చారు. మూసీ నదిలో మంచినీరు పారించటమే కాకుండా మంచి మంచి పార్కులు నిర్మించాలనేది తమ ప్రభుత్వ ఆలోచన అని భట్టి విక్రమార్క పంచుకున్నారు. మూసీ పునరుజ్జీవం కార్యక్రమంలో భాగంగా నిర్వాసితులకు పూర్తి అవగాహన కల్పించి పునరావాస చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బాధితులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వటమే కాకుండా.. వారంతా మంచి వాతావరణంలో బతికేలా చూడటమే ప్రభుత్వ ఉద్దేశమని వివవరించారు. హైదరాబాద్ అంటేనే లెక్స్, రాక్స్, పార్క్స్ అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. లెక్స్‌లో ఇప్పుడు ఇండ్లు కట్టుకుంటున్నారన్నారు. పేదలను ముందు పెట్టి బిల్డర్స్ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. అయితే.. ఇప్పటి వరకు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలనే కూల్చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇంకా బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాల కూల్చివేతలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని భట్టి విక్రమార్క తెలిపారు. అయితే.. మూసీలో కూడా ఇండ్లు కట్టుకున్నారని తెలిపిన భట్టి విక్రమార్క అది వారి ఆరోగ్యానికి కూడా మంచిది కాదని తెలిపారు. మూసీలో ఇండ్లు ఉన్నవారికి బయట డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తున్నామని భట్టి విక్రమార్క మరోసారి క్లారిటీ ఇచ్చారు.



## సిరియాపై అమెరికా

# వైమానిక దాడులు..

### - 37 మంది ఉగ్రవాదులు హతం..!



**సిరియా (ప్రశ్న న్యూస్)** సిరియాలో అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. దాడుల్లో ఇస్లామిక్ స్టేట్ గ్రూప్, అల్‌ఖైదాకు చెందిన 37 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. పలు ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపినట్లు అమెరికా సైన్యం ప్రకటించింది. వాయువ్య సిరియాపై దాడి చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఇందులో అల్‌ఖైదాతో అనుబంధం ఉన్న హుర్రాస్ అల్ దిన్ గ్రూప్ అగ్రనేతతో పాటు మరో ఎనిమిదిపై దాడి చేసినట్లు జరిగినట్లు తెలిపింది. టాప్ ఉగ్రవాది స్థానిక ఉగ్రవాద కార్యకలాపాలకు పర్యవేక్షిస్తుంటాడని చెప్పింది. అలాగే, సెంట్రల్ సిరియాలోని ఐసిస్ శిక్షణా శిబిరంపై సైతం సైనిక దాడి చేసినట్లు తెలిపింది. ఈ ఘటనలో 28 మంది హతమయ్యారని.. ఇందులో నలుగురు సిరియా నేతలు ఉన్నారని చెప్పింది. అమెరికా ప్రయోజనాలతో పాటు మిత్రదేశాలు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలను అడ్డుకునేందుకు వైమానిక దాడి నిర్వహించినట్లు చెప్పుకొచ్చింది. దాదాపు 900 మంది అమెరికా సైనికులను సిరియాలో అమెరికా మోహరించింది. యూఎస్ దళాలు ఈశాన్య సిరియాలోని కుర్దిష్ నేతృత్వంలోని సిరియన్ డెమోక్రటిక్ దళాలకు సలహాలు ఇవ్వడంతో పాటు సహాయం చేయనున్నాయి. ఇప్పటికే గాజా, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు దిగుతున్నది. దీంతో పశ్చిమాసియాలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. హమాస్, ఇజ్బొల్లాను అంతమొందించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తున్నది. తాజాగా అమెరికా సైతం సిరియాపై దాడి చేయడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## రేవంత్ తుగ్లక్ చర్యలకు

# ఎవరూ అధైర్యపడవద్దు

### - బాధితులకు తాము అండగా ఉంటామన్న హరీశ్ రావు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మూసీ సుందరీకరణ, హైడ్రా పేరిట రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యలకు పాల్పడుతున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు విమర్శించారు. బాధితులు ధైర్యంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని అన్నారు. మూసీ, హైడ్రా బాధితులకు అండగా బీఆర్ఎస్ నేతలు హైదర్‌షాకోట్‌లో ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం మీ ఇళ్లు ముట్టుకోకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరం వచ్చి రక్షణ కవచంలా నిలబడతాం అని హరీశ్ రావు పేర్కొన్నారు. బుల్డోజర్లు వస్తే ముందు మమ్మల్ని ఎత్తాలే తప్ప, మీ ఇళ్లను తాకే ప్రశ్నే లేదు అని. భరోసా ఇచ్చారు. ఇదే మూసీ నదిపై కొత్తగా ఆరు పెద్ద పెద్ద బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తున్నారని, పేదల ఇళ్లను కూల్చివేసే రేవంత్ రెడ్డి ఆ కొత్త భవనాలను ఎందుకు కూల్చివేయడం లేదు? అని ప్రశ్నించారు. పేదవాళ్లు నోరు లేని వాళ్లని, ఏంచేసినా ఎవరూ రారు అనుకుంటున్నావా? పేదవాళ్లకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, కేసీఆర్ తోడుంటాడని గుర్తించాలి అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

#### మీ బాధ చూస్తుంటే నా కళ్లలో నీళ్లు వస్తున్నాయి

1994లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే బాధితులందరికీ అనుమతులిచ్చింది. రేవంత్‌రెడ్డి మీ తప్పిదాలకు పేదలకు ఎందుకు బలికావాలి.? ఇందిరమ్మ పాలన అంటే పేదలకు కూడు, గుడ్డ, నీడ ఇచ్చేది. కానీ మీ ఇందిరమ్మ పాలన పేదల బతుకులు కూల్చే ప్రయత్నం చేస్తున్నావ్. తెలంగాణలో బుల్డోజర్ రాజ్యం నడుస్తోంది అందుకే హస్తం గుర్తు తీసేసి, బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి. మీ బాధ చూస్తుంటే నా కళ్లలో నీళ్లు వస్తున్నాయ్. మీ బాధలు వింటుంటే మీ కన్నీళ్లు చూస్తుంటే రాతి గుండె కూడా కరిగిపోతుంది కానీ, రేవంత్ గుండె ఎందుకు కరుగతలేదో నాకు అర్థం కావాట్లేదు.

#### ముందు నువ్వు కట్టుకున్న ఇల్లు కూలగొట్టు

రేవంత్ రెడ్డీ కొడంగల్‌లోని సర్వే నెంబర్ 30 లో నువ్వు కట్టుకున్న ఇళ్లు రెడ్డికుంటలో కట్టినవ్ ముందు దాన్ని కూలగొట్టు. నీ తమ్ముడి ఇళ్లు కూడా ఎఫ్‌టీఎల్‌లో ఉన్నది నీ తమ్ముడికి, నీకు ప్రత్యేకమైన రూల్స్ ఉన్నాయా?దేశాన్ని కాపాడటం కోసం సరిహద్దుల్లో పోరాటం చేసిన సైనికులు ఇప్పుడు ఇళ్లు కాపాడుకునేందుకు పోరాటం చేయాల్సి వస్తుంది. రేవంత్‌రెడ్డి నీ ప్రభుత్వ జీవిత కాలం ఐదేండ్లు మాత్రమే కానీ నువ్వు కూల గొట్టే పేదల ఇళ్లు జీవిత కాలం కల.

#### నిజాం కంటే దారుణంగా

1908లో వరదలొచ్చినా నిజాం రాజు ఇళ్లు కూలగొట్టలేదు. కానీ రేవంత్ నిజాం కంటే దారుణంగా వ్యవహరిస్తున్నాడు. బలిసినోళ్లకు ఒక న్యాయం పేదోడికి ఒక న్యాయమా.? ప్రజలకు ఇబ్బంది వస్తే తెలంగాణ భవన్‌కు రండి 24 గంటలు తలుపులు తెరిచే ఉంటాయ్ అర్ధరాత్రి వచ్చినా మీకు ఆశ్రయమిస్తాం అత్యవసరమైతే ఫోన్ చేయండి పదిహేను నిమిషాల్లో మీ ముందుంటాం.

#### రేవంత్‌రెడ్డీ బయటకొచ్చి బాధితులకు భరోసా ఇవ్వు

రేవంత్ రెడ్డీ మౌనం వీడి మూసీ సుందరీకరణ మానుకో. బయటికొచ్చి బాధితులకు భరోసా ఇవ్వు. స్కూళ్లలో, హాస్టల్స్‌లో టాయిలెట్స్ లేక ఆడపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. నీ దగ్గర పైసలు ఎక్కువుంటే ముందు వాటిని నిర్మించండి. గాంధీ ఆస్పత్రిలో మందులు లేవు ముందు అవి కొని, పేదలకు మెరుగైన వైద్యం అందించు. రేవంత్ మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల ఉసురు పోసుకోకు అంటూ హరీశ్ రావు హితవు పలికారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588